Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 152, పేజీలు - 08
గురువారం, ఆగష్టు 24, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# దక్షిణ ధ్రువం దాసోహం

## - చంద్రయాన్ 3 ల్యాండింగ్ సక్సెస్‌ఫుల్

- చంద్రుడిపై కాలర్ ఎగరేసిన భారత్
- దక్షిణ ధ్రువంపై దిగిన తొలిదేశంగా భారత్
- 14 రోజుల పాటు పరిశోధనలు చేయనున్న రోవర్
- సురక్షిత ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా రికార్డు

**హైదరాబాద్ / శ్రీహరికోట (ప్రశ్న న్యూస్)** నాలుగేళ్ల కిందట చివరి క్షణాల్లో చెదిరిన కలను ఎలాగైనా సాకారం చేసుకోవాలన్న పట్టుదలతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేపట్టి విజయం సాధించింది. జులై 14న శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం4 ద్వారా విజయవంతంగా నింగిలోకి చేరిన చంద్రయాన్-3, 40 రోజుల సుదీర్ఘ ప్రయాణం అనంతరం వివిధ దశలను దాటుకుంటూ గమ్యానికి చేరుకుంది. చంద్రుడిపై అడుగుపెట్టిన నాలుగో దేశంగా ఘనత సాధించిన భారత్ దక్షిణ ధ్రువంపై కాలుమోపిన తొలి దేశంగానూ చరిత్రను లిఖించింది. చంద్రుడి ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా చేరిన తర్వాత ఇస్రో సందేశం పంపింది. 'భారత్ నేను నా గమ్యాన్ని చేరుకున్నాను, మీరు కూడా!' అని చంద్రునిపై చంద్రయాన్-3 దిగిన తర్వాత ఇస్రో వ్యాఖ్యానించింది. తొలుత బుధవారం సాయంత్రం 5.44 గంటలకు బుధవారం సాయంత్రం 5.44 గంటల ప్రాంతంలో ల్యాండర్ మాడ్యూల్ ల్యాండింగ్‌ను నిర్దేశించిన ప్రాంతానికి చేరుకుంది. అనంతరం విక్రమ్ ల్యాండింగ్ మాడ్యూల్‌కు ఆటోమేటిక్ ల్యాండింగ్ సీక్వెన్స్ కమాండ్‌ను ఇస్రో పంపింది. ఈ కమాండ్‌ను అందుకున్న ల్యాండర్ మాడ్యూల్ తన కృత్రిమ మేధ సాయంతో సాఫ్ట్ ల్యాండింగ్ ప్రారంభించింది. నాలుగు థ్రాటల్‌బుల్ ఇంజిన్లను ప్రజ్వలించి వేగాన్ని తనకు తాను క్రమంగా తగ్గించుకుంది. రఫ్ బ్రేకింగ్ దశను విజయవంతంగా ముగించుకుని చంద్రుడి ఉపరితలం నుంచి 7.4 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. ఆ తర్వాత ల్యాండర్ మాడ్యూల్ తన దిశను మార్చుకుంది. ల్యాండర్ పొజిషన్ డిటెక్షన్ కెమెరా (ఎల్‌పీడీసీ), కేఏ బ్యాండ్ అండ్ లేజర్ బేస్డ్ ఆల్టీమీటర్లు, లేజర్ డాప్లర్ వెలోసీమీటర్ వంటి సాధనాలతో గమ్యాన్ని నిర్దేశించుకుంది. ఆ తర్వాత దశల వారీగా నెమ్మదిగా జాబిల్లి ఉపరితలానికి కొన్ని మీటర్ల ఎత్తులోకి చేరింది. చివరిగా ల్యాండింగ్‌కు అనువైన ప్రదేశాన్ని ఎంచుకుని దిగ్విజయంగా చంద్రుడిపై కాలుమోపింది. దీంతో ఎవరూ ఇప్పటి వరకూ వెళ్లని చంద్రుడి దక్షిణ ధ్రువానికి చేరింది. కాగా, ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో బృందానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు సినీ రాజకీయ రంగ ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు. అలాగే, నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ అభినందనలు తెలిపారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్ విజయవంతం చేసినందుకు నెల్సన్ శుభాకాంక్షలు చెప్పారు. సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన 4వ దేశంగా నిలిచిన భారత్‌ను నెల్సన్ కొనియాడారు. మిషన్‌లో భాగస్వామ్యమైనందుకు సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## విజయవంతం కావాలని ప్రార్థించిన అందరికీ థ్యాంక్స్



చంద్రయాన్-3 విజయవంతం కావాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని ఇస్రో చైర్మన్ సోమనాథ్ అన్నారు. దేశం కోసం స్ఫూర్తిదాయక కార్యం సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారని, ఇస్రోకు మద్దతుగా నిలిచిన ప్రధానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మనం చంద్రయాన్-3ని విజయవంతంగా చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ చేశామని, ఇప్పుడు జాబిలిపై భారత్ నిలిచిందన్నారు.

## పని మొదలుపెట్టిన చంద్రయాన్ 3 ల్యాండర్

### - విక్రమ్ పంపిన ఫొటోలు షేర్ చేసిన ఇస్రో



ల్యాండర్ ను చంద్రుడిపై విజయంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తర్వాత జాబిల్లిపై ప్రస్తుతం సెకనుకు సెంటీమీటర్ వేగంతో ల్యాండర్ విక్రమ్ కదులుతోంది. చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టిన వెంటనే ల్యాండర్ విక్రమ్ పని మొదలుపెట్టేసింది. అక్కడి నుంచి నాలుగు ఫొటోలను షేర్ చేసింది. ఈ ఫొటోలను ఇస్రో సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. బెంగళూరు కేంద్రానికి, చంద్రయాన్ 3 ల్యాండర్ కు కనెక్షన్ కుదిరింది. హారిజాంటర్ వెలాసిటీ కెమెరా తీసిన చిత్రాలు ఇవి అని ఇస్రో పేర్కొంది.

# ఎన్నికల్లో ప్రజలు ఆగమాగం కావద్దు



- ధీరత్వం ప్రదర్శించాలి
- మెదక్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన
- కాంగ్రెస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్య
- అక్టోబర్ 16 సభలో చాలా పథకాలు ప్రకటించనున్నట్లు వెల్లడి

6లో ▶

# శ్రీనివాస్ గౌడ్ కేసులో తీర్పిచ్చిన జడ్జి సస్పెండ్

- సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు
- తెలంగాణ ప్రజా ప్రతినిధుల కోర్టు జడ్జిపై వేటు
- మంత్రి శ్రీనివాస్ గౌడ్ కేసులో జయకుమార్ తీర్పు
- జయకుమార్ తీర్పును తప్పుబట్టిన సుప్రీం



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మంత్రి శ్రీనివాస్ గౌడ్ కేసును విచారిస్తోన్న తెలంగాణ ప్రజా ప్రతినిధుల కోర్టు జడ్జికి సర్వోన్నత న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ప్రజా ప్రతినిధుల కోర్టు జడ్జి జస్టిస్ జయకుమార్‌ను సస్పెండ్ చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. అయితే మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ నమోదైన కేసులో విచారణ జరిపిన జడ్జి జస్టిస్ జయకుమార్ కీలక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌ను టాంపరింగ్ చేశారన్న ఆరోపణపై దాఖలైన పిటిషన్ మీద విచారించిన జడ్జ్ జయకుమారు శ్రీనివాస్ గౌడ్ సహా 10 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్రీనివాస్ గౌడ్ మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేశారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయగా అందులో కొన్ని పొరపాట్లు ఉన్నాయని అవి బయటకు

6లో ▶

# ఏపీ పార్టీల్లో ఓట్ల ఆట

### - అధికారుల మెడకు చుట్టుకుంటున్న వ్యవహారం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో పార్టీలు ఆడుతున్న ఓట్ల రాజకీయం అధికారుల మెడకు చుట్టుకుంటోంది. అనంతపురం జిల్లాలోనే ఇద్దరు అధికారులపై వేటు పడింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అధికారుల్లో గుబులు మొదలైంది. పదులు, వందలు కాదు వేల సంఖ్యలో దొంగ ఓట్లు ఉరవకొండ నియోజకవర్గంలో బయటపడ్డాయ్. ఎన్నికల సంఘం 6వేల దొంగ ఓట్లను గుర్తించింది. అనంతపురం జిల్లా పరిషత్ ప్రధాన ఎన్నికల అధికారి కె. భాస్కర్ రెడ్డిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. 2021లో జడ్పీ సీఈవోగా పని చేసిన శోభాస్వరూపపైనా చర్యలు తీసుకుంది. ఉరవకొండ నియోజకవర్గంలో భారీగా ఓట్ల తొలగించారని వేల సంఖ్యలో ఓట్లు తొలగించారంటూ ఏపీ పీఏసీ చైర్మన్, టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గతంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కేంద్ర ఎన్నికల సంఘం ఓట్లను తొలగించినట్లు నిర్ధారించుకుంది. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగింపు ప్రక్రియ కొనసాగించినట్లు తేలింది. ప్రతి జిల్లాలోనూ దొంగ ఓట్ల వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ తీసుకుంది. దీంతో మిగిలిన జిల్లాలోని అఉధికారుల్లోనూ వణుకు మొదలైంది. ఎన్నికల సంఘం విచారణకు వస్తే తమ బండారం బయటపడుతుందని లోలోపల ఆందోళనకు గురవుతున్నారు. ఓటర్లకు ఎలాంటి నోటీసులు అందిచకుండానే ఓట్ల తొలగింపు ప్రక్రియ చేపట్టారని పార్టీలు ఆరోపిస్తున్నాయ్. అనంతపురం జిల్లా రాప్తాడు, ధర్మవరం, ప్రకాశం జిల్లా పర్చూరు టీడీపీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి కంప్లయింట్ చేసారు. పలు నియోజకవర్గాల్లో దొంగ ఓట్లపై విచారణ జరిపేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రానున్నట్లు తెలుస్తోంది. విచారణలో దొంగఓట్ల బాగోతం బయటపడితే ఇంటికి పోక తప్పదా అని సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీ మధ్య తాము నలిగిపోవాల్సి వస్తుందని మథనపడుతున్నారు.

6లో ▶

## గన్నవరం టీడీపీ ఇన్ ఛార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావు

### - టార్గెట్ ఆ ఇద్దరేనన్న లోకేష్



**కృష్ణ (ప్రశ్న న్యూస్)** ఏపీలోని కృష్ణాజిల్లాలో కీలక నియోజకవర్గం గన్నవరంలో తాజాగా వైసీపీని వీడి టీడీపీలో చేరిన యార్లగడ్డ వెంకట్రావుకు శుభవార్త అందింది. గన్నవరం అసెంబ్లీ టీడీపీ ఇన్ ఛార్జ్ గా ఆయన్ను నారా లోకేష్ ప్రకటించారు. ఈ మేరకు పార్టీ కూడా అధికారిక ప్రకటన విడుదల చేసింది.

6లో ▶

# గ్రీన్ ఎనర్జీలో దేశానికే ఆదర్శం

### - పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులకు జగన్ శంకుస్థాపన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు బుధవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 8 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం జగన్ తెలిపారు. పర్యావరణ హితంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టు వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. సోలార్ ఎనర్జీ కోసం రూ. 2.49 పైసలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల కోసం ఎన్హెచ్‌పీసీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో

6లో ▶

# విజన్‌తో పని చేస్తే అద్భుత ఫలితాలు

### - అందుకు సాక్ష్యమే హైదరాబాద్

- అభివృద్ధి ఫలాలు అందరికీ చేరితేనే తనకు సంతృప్తి అన్న మాజీ సీఎం
- విజన్ ఇచ్చే ఫలితాలకు నేటి హైదరాబాద్ సాక్ష్యమని వెల్లడి
- స్మార్ట్ సిటీలతో పాటు.. స్మార్ట్ విలేజ్‌లు కూడా రావాలన్న చంద్రబాబు
- దేశ రాజధానిని కూడా హైదరాబాద్ తీసుకెళ్లేలా ఉన్నావని వాజపేయి అన్నారని వెల్లడి
- హైదరాబాద్ ట్రిపుల్ ఐటి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో నారా చంద్రబాబునాయుడు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరు అయ్యారు. హైదరాబాద్ ఐటీ ఇండస్ట్రీ ప్రమోషన్, నాలెడ్జ్ ఎకానమీ అంశాలపై చంద్రబాబు

6లో ▶

# గోదావరి నీళ్లు తెస్తేనే కేసీఆర్ కామారెడ్డిలో అడుగుపెట్టాలి

### - కేసీఆర్ కమ్యూనిస్టులను అందుకే వదిలేశారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం విడుదల చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో కమ్యూనిస్టులను పట్టించుకోకపోవడంపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. మునుగోడు ఉప ఎన్నికల కోసం వారితో కలిసి పని చేసి, అక్కడ బీఆర్ఎస్ గెలుపొందింది. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వారితో కలిసి పోటీ చేస్తామని కేసీఆర్ కొన్ని

6లో ▶

# బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో మళ్ళీ మార్పులు చేర్పులు

### - ప్రకటించినవి టికెట్లు పదిలమేనా.?

- 115 మంది అభ్యర్థుల్లో ఆకరి వరకు ఉండేదెవరు.?
- ప్రజాధరణలో ఏమాత్రం తేడాలొచ్చినా టికెట్ కట్
- అభ్యర్థులకు కేసీఆర్ వార్నింగ్
- పత్రికా సమావేశం ఆకరిలో ఆయన వ్యాఖ్యలకు అర్థమదేనా ?
- నామినేషన్ నాటికి 10 నుంచి 15 స్థానాల్లో మార్పు ?
- ఎవరికీ అందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అంత ఈజీగా కేసీఆర్ ఎవరికీ అర్థం కాదు. చివరకు మీడియాకు కూడా అందదు. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన విషయంలో కూడా అదే జరిగింది. 95 - 105 సీట్లు ప్రకటిస్తారని, సెంటిమెంట్ నెంబర్ 6 వచ్చే విధంగా సంఖ్య ఉంటుందని, 20-25 మంది సిట్టింగులను మార్చేస్తారని బాగా ప్రచారం జరిగింది. పలు మీడియా సంస్థలు కూడా దీనినే ప్రధానంగా రాసాయి. కాని గత సోమవారం నాడు 115 మంది లిస్టు పట్టుకోని తెలంగాణ భవన్ కు కేసీఆర్ వచ్చారు. మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో 115 మంది అభ్యర్థులను ప్రకటించగా వారిలో కేవలం 8 మంది సిట్టింగులనే మార్చారు. మిగితా సిట్టింగు లందరికీ టికెట్లు ఇచ్చేశారు. మరి దాని వెనకున్న వ్యూహమేంటి.? తొలి శ్రావణ సోమవారం ధనుర్ లగ్నం శుభ మూహూర్తమున మధ్యాహ్నం 2 గంటల 38 నిమిషాలకు కేసీఆర్ ప్రకటించిన లిస్ట్ చివరి దాకా అదే ఉంటుందా ? అందులో ఇంకా ఏమైనా ట్విస్టులు ఉంటాయా, పత్రికా సమావేశం

6లో ▶

# బాజరెడ్డి గోవర్ధన్ కి జన నీరాజనం అడుగడుగునా బ్రహ్మారథం



నిజామాబాద్( ప్రశ్న న్యూస్) రాబోయే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న శాసన సభ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ మరోసారి ఎంపికై నేపథ్యంలో నేడు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి వస్తున్న శుభ సందర్భంగా భారీ వాహన ర్యాలీతో ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు.ఇందల్వాయి మండలం చంద్రయన్ పల్లి వద్ద ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు.చంద్రాయన్ పల్లి వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన బాజిరెడ్డి గోవర్ధన్.గన్నారం గ్రామం వద్ద తల్లి తెలంగాణ శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే.ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద భారీ గజమాలతో ఎమ్మెల్యే ను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు. భారీ వాహన శ్రేణి తో నిజామాబాద్ జిల్లాకు బయలుదేరిన మార్గమధ్యంలో డిచ్ పల్లి మండలం కేంద్రంలో తెలంగాణ తల్లి , డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాధవ నగర్ సాయిబాబా దేవాలయంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాజిరెడ్డి గోవర్ధన్ .భారీ వాహన శ్రేణి తో నిజామాబాద్ జిల్లాకు బయలుదేరిన మార్గమధ్యంలో అడుగడుగునా బాజరెడ్డి గోవర్ధన్ కి జన నీరాజనం బ్రహ్మారథం పట్టారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన మీడియా అకాడమీ

### పాల్గొన్న భద్రాద్రి జిల్లా యూనియన్ బాధ్యులు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి 96 జర్నలిస్టు కుటుంబాలకు, బుధవారం రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెూటల్ టూరిజం ప్లాజాలో చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు "సంక్షేమ నిధి -పాత్రికేయుల పెన్నిధి" పేరిట ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలుగా చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు, పని చేయలేని, నిస్సహాయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు, ప్రభుత్వం ఏర్పరచిన 42 కోట్ల జర్నలిస్టుల సంక్షేమ నిధి మూలధనంపై వచ్చిన వడ్డీతో మీడియా అకాడమీ చెక్కుల పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు మీడియా అకాడమీ ఈ నిధి ద్వారా మొత్తం 19,01,21,000 రూపాయల ఆర్థిక సహాయం జర్నలిస్టులకు సహాయం అందగా, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి లక్ష రూపాయలతో పాటు, ఐదు సంవత్సరాలవరకు నెలకు 3000 పెన్షన్ అందజేస్తున్నట్టు తెలిపారు. చనిపోయిన జర్నలిస్టుల పిల్లలు ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకోవడానికి ట్యూషన్ ఫీజ్ కొరకు ఒక్కక్కరికి నెలకు 1000 రూపాయలు అకాడమీ అందజేస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జర్నలిస్టులుగా పని చేస్తూ గత ఏడాది మృతి చెందిన ఏబీఎన్ రాజు, ఆంధ్రప్రభ సూర్యం, భద్రాచలం కు చెందిన మోహన్, పాల్వంచకు చెందిన ఫిరోజ్ కుటుంబాలకు టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్ ల చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. కాగా ఆలస్యంగా దరఖాస్తు చేసుకున్న వారికి మరో విడతలో చెక్కులు పంపిణి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### : కొట్టి వెంకటేశ్వరరావు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటనను విజయవంతం చేయాలని లక్ష్మిదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ నామినేటెడ్ పోస్ట్ లలో ఉన్నవారు ఉదయం 9 గంటలకు పోస్ట్ ఆఫీస్ వద్దకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జెండాను ఎగరేద్దాం

### బండారి లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ నాయకులు



కాప్రా ( ప్రశ్న న్యూస్) సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా ఎంపిక ఐనందుకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఎస్ రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి,కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ సుడుగు మహేందర్, నాచారం బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా బండారి లక్ష్మారెడ్డి ని ప్రకటించడం అభినందనీయం అని వివాదాలు అన్ని పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పని చేసి మరోసారి ఉప్పల్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సీనియర్ నాయకులు బేతాళ బాలరాజు, ఏనుగు సీతారం రెడ్డి, మురళి పంతులు, శోభ రాణి,తెలంగాణ పద్మ, నాగపూరి రాజు, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల్ జిల్లాలో ఆపరేషన్ చెబుత్రా

### శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

### అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ,అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా

### జిల్లా వ్యాప్తంగా పట్టుబడ్డ 108 మంది యువకులు.

### 56 టు వీలర్స్, రెండు కార్లు సీజ్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల్ జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, రోడ్లపై మద్యం సేవించే,అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా ,ఆపరేషన్ చబుత్రా పేరుతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. యువకులు అర్ధరాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లు, ఫుట్‌పాత్‌లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బంది లకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో రాష్ డ్రైవింగ్, హారన్లు కొడుతూ, ప్రధాన కూడళ్ల లలో వాహనాలను నిలిపి గుంపులుగా, అనుమానస్పదంగా తిరుగుతున్న 108 మంది యువకులను అదుపులోకి తీసుకోని 56 బైక్స్ ,3 కార్లను పోలీసులు సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, ముఖ్యంగా యువకులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.అంతేకాకుండా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉన్నందున, తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇకనుండి జిల్లాలో తరచుగా ఆపరేషన్ చబుత్రా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుంది అని అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై అనవసరంగా గుంపులుగా సంచరిస్తూ సామాన్య ప్రజానీకానికి మహిళల ను ఇబ్బందుల కు, అభద్రత భావానికి గురి చేస్తే వారిపై టౌన్ న్యూసెన్స్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నా రు.యువత చట్టవ్యతిరేకమైన పనుల్లో పాల్గొంటే వారి యొక్క మంచి భవిష్యత్ ను కోల్పోతారు అని పోలీస్ అధికారులు సూచించారు.

# భారత్ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం విశ్వవ్యాప్తం

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారత దేశ కీర్తి ప్రతిష్టలు, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం చంద్రయాన్ -3 విజయం ద్వారా విశ్వవ్యాప్తం అయ్యాయని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధసంస్థ ఇస్రో జాబిల్లి పై చేసిన ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ భారత్ లో ఇస్రో 1969 లో స్థాపించబడిన అనేక సంచలన విజయాలు నమోదు చేసిందని, స్థాపించిన ఆరు సంవత్సరాలలోనే అంతరిక్షంలో ప్రవేశ పెట్టి విజయవంతం చేసిందని గుర్తు చేసారు. చంద్రయాన్ -3 ద్వారా భారత్ అంతరిక్ష వ్యామ నౌక ను విజవంతంగా జాబిల్లి పై నిలిపిన నాలుగవ దేశంగా, దక్షిణ ధ్రువం పై విజయవంతం గా వ్యామ నౌకను సురక్షితంగా నిలిపిన తొలి దేశంగా ఆవిర్భవించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట నుంచి జులై 14 వ తేదీ అంతరిక్ష వ్యామ నౌక విక్రమ్ అంతరిక్షంలోకి వెళ్లి లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఆగష్టు 5 వ తేది చంద్రుని కక్ష్య లోనికి వెళ్ళింది. అప్పటినుంచి చంద్రుని కక్ష్య లోనే తిరుగుతూ బుధవారం 6 గంటల 4 నిముషాలకు జాబిల్లి పై సురక్షితం గా దిగడం ఒక చారిత్రక విజయం అని, భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని సంక్షేమం, అభివృద్ధిలోనే కాకుండా సాంకేతికంగా ఎంత అభివృద్ధి చేస్తున్నారో దేశ ప్రజలు గుర్తించాలని కోరారు. భారత దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన, భారత సాంకేతిక పరిజ్ఞానం విశిష్టత ను విశ్వవ్యాప్తం చేసిన భారత శాస్త్ర వేత్తలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా చంద్రుని ఉపరితలం లో అనేక పరిశోధనలకు మార్గం సుగమం అయిందని తెలిపారు.

# బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండల శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి.పాటిల్ బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ.శ్రావణి. ఈ సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి. పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది అనే విషయం యావత్ భారత దేశం అంత చర్చించి కుంటుంది. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ను గద్దె దించే సమయం ఆసన్న మైంది అని తెలిపారు.గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త యుద్దానికి సిద్ధంగా ఉండాలి అని పిలుపు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ పరిపాలన యొక్క ఆవశ్యకతను తెలంగాణ ప్రజలు గుర్తించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ బిజెపి నాయకులు మరియు వివిధ మోర్చా అధ్యక్షులు మరియు జిల్లా మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులను పర్మినెంట్ చేయాలి

### - బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి నాగరాజు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ప్రైవేట్ ఉద్యోగులు కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు మద్దతుగా నిరసన సభలో పాల్గొన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇటీవల వారికి మద్దతుగా నిలిచి నిరసనలో ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ బుధవారం కూకట్పల్లి, శేరిలింగంపల్లి, సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు,కార్మికులకు మద్దతుగా నిరసనలో పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగాలంటూ ఉండవని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక వారందరిని గుర్తించి పర్మినెంట్ చేస్తారని ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులకు,బిఎస్పి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అధ్యక్షుడు పారునంది రాములు,సెక్రెటరీ జనార్ధన్,ఇన్చార్జి శ్యామ్ కిరణ్, దశరథ్,ఆనంద్,రాజేష్, సంగప్ప,శ్రీను,మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిట్ లేని వాహన నడిపితే సీజ్

### జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలో పర్మిట్ లేని వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ అన్నారు బుధవారం జగిత్యాల్ సారంగాపూర్ రహదారి పైన వాహనాలు తనిఖీలు నిర్వహించారు. పర్మిట్ లేని ఒక స్కూల్ వ్యాన్ తో పాటుగా, వాహన పత్రాలు సరిగ్గా లేని మూడు ఆటో రిక్షాలను సీజ్ చేశారు. ఈ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా




జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా నెలకొల్పేందుకు వివిధ శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. జగిత్యాల జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగం వాటి యొక్క రవాణా ని అరి కట్టెందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ ను బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాదకద్రవ్యాలు, గంజాయి మహమ్మారిని అరికట్టేందుకు సంబంధిత శాఖలు తీసుకుంటున్న చర్యలతో పాటు మాదకద్రవ్యాలు, గంజాయి ఎక్కువ ఉపయోగించి హాట్ స్పాట్లకు సంబంధించిన వివిధ అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీధర్, డీఎస్పీ వెంకటస్వామి పాల్గొన్నారు.

# గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

### - బిఆర్ఎస్ యువ నేత దారుపల్లి అనిల్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సీఎం కేసీఆర్ ఎన్నికల జాబితాలో ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పేరును మొదటి లిస్టులోనే ప్రకటించడంతో హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ యువనేత దారుపల్లి అనిల్ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ అనిల్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేలా కృషి చేస్తున్న నాయకులు గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరగాలంటే కేవలం గాంధీకే సాధ్యమని, గడిచిన 9 ఏళ్ల కాలంలో నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఎక్కడ కూడా అవకతవకలకు పాల్పడకుండా ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండే నాయకుడు అరికెపూడి గాంధీ అన్నారు. ఆయనను మరో మారు ఎమ్మెల్యేగా గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ముచ్చటగా మూడోసారి గాంధీని లక్ష పై చిలుకు మెజారిటీతో గెలిపించుకోని ముఖ్యమంత్రి కెసిఆర్ కు కానుకగా ఇద్దామని నాయకులు,కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## డిజిటల్ కరెన్సీ అడుగులు..

డిజిటల్ రూపాయి అనేది చాలా మందికి తెలియకపోవచ్చు. పెరుగుతున్న సాంకేతికత కారణంగా ఆధునాత సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. నగదుకు బదులు డిజిటల్ కరెన్సీని వినియోగించే ట్రెండ్ దేశంలో మరింతగా పెరిగిపోతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే, మన ఇండియాలో క్రిప్టోకరెన్సీని ఉపయోగించే విధానం పెరిగిపోతోంది. అయితే నగదు కరెన్సీ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నా.. కొన్ని నష్టాలు కూడా ఉంటున్నాయి. ఎందుకంటే ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోయాయి. సైబర్ నేరాలతో పాటు రకరకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తిగా దేశీయ డిజిటల్ కరెన్సీని అందుబాటులోకి తీసుకువచ్చింది. రిజర్వ్ బ్యాంక్ భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ రూపాయి పైలట్ ప్రాజెక్ట్‌ను గత ఏడాదిలోనే ప్రారంభించిన విషయం తెలిసిందే. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ అని కూడా పిలువబడే డిజిటల్ రూపాయి ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరాల ప్రకారం.. డిజిటల్ కరెన్సీ వినియోగం వాణిజ్యంలో పెను మార్పులకు దారి తీస్తుంది. ఈ నాణేలపై ప్రభుత్వ ముద్ర ఉండడంతో ఆర్థిక మోసం, నష్టం జరిగే అవకాశం ఉండదు. ప్రస్తుతం పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలను దృష్టిలో ఉంచుకుని ఈ డిజిటల్ కరెన్సీని అందుబాటులోకి తీసుకువచ్చింది ఆర్బీఐ.డిజిటల్ రూపాయి కోసం ఇప్పటికే తొమ్మిది బ్యాంకులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యెస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫాస్ట్ బ్యాంక్, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంకులు ఉన్నాయి. ఈ విధానాన్ని మరింతగా విస్తరించేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. డిజిటల్ రూపాయిని ప్రారంభించడంలో కొన్ని సాంకేతిక, విధానపరమైన సమస్యలను గుర్తించి అన్ని సమస్యలను తొలగించి ఎలాంటి అడ్డంకులు లేని విధంగా సీబీడీసీని మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దేశంలో డిజిటల్ లావాదేవీలు పెంచడంతోపాటు భౌతిక కరెన్సీ నిర్వహణకు అయ్యే ఖర్చును తగ్గించుకోవడంలో భాగంగా రిజర్వ్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ రూపాయి వర్చువల్ కరెన్సీ దానికి ఎటువంటి రిస్క్ లేకుండా ఉంటుంది. ప్రపంచంలో ఉన్న వర్చువల్ కరెన్సీ, ఇ-రూపాయి డబ్బు లావాదేవీ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ విధానం పూర్తి స్థాయిలో సక్సెస్ అయితే నోట్ల ప్రింటింగ్ విషయంలో కూడా ఖర్చు మరింతగా తగ్గే అవకాశం ఉంటుంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఫాస్ట్ ఎక్స్ఛేంజ్ సాధ్యమవుతుంది. ఎటువంటి అదనపు లావాదేవీ రుసుము లేకుండా అన్ని చెల్లింపులు చేసుకునే అవకాశం ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ పేర్కొంటోంది. అయితే ఈ-రూపాయిలు నిజమైన కరెన్సీకి సమానం. అందుకే కాగితం నోట్లకు బదులుగా ఈ కరెన్సీ కూడా ఉపయోగించబడుతుంది. యూపీఐ ద్వారా లావాదేవీలకు వినియోగదారుకు బ్యాంక్ అకౌంట్ అవసరం. డిజిటల్ కరెన్సీలకు ఎలాంటి బ్యాంకు అకౌంట్ అవసరం ఉండదు. అలాగే డిజిటల్ కరెన్సీలకు ఎలాంటి గడువు అనేది ఉండదు. ఈ డిజిటల్ కరెన్సీని జీవితాంతం ఉపయోగించుకోవచ్చు. మరో వైపు జర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చేపట్టిన సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) పైలట్ ప్రాజెక్టులో భాగంగా కెనరా బ్యాంక్ 'కెనరా డిజిటల్ రూపీ యాప్' పేరిట ఒక యూపీఐ ఇంటరాపబుల్ డిజిటల్ రూపీ మొబైల్ యాప్‌ను ఆవిష్కరించింది. ప్రభుత్వ రంగ - ప్రైవేటు రంగ బ్యాంకుల్లో ఈ విధంగా డిజిటల్ కరెన్సీకి మొబైల్ యాప్ తీసుకొచ్చిన తొలి బ్యాంక్ ఇదే. ఈ యూపీఐ ఇంటరాపబులిటీ అనేది భారత ఆర్థిక వ్యవస్థను డిజిటలైజేషన్ చేయడంలో ఒక విప్లవాత్మక అడుగు అని కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ కె. సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. వినియోగదార్లు మర్చంట్ యూపీఐ క్యూఆర్ కోడ్‌లను, కెనరా డిజిటల్ రూపీ యాప్‌తో స్కాన్ చేయొచ్చు. తద్వారా డిజిటల్ కరెన్సీలో చెల్లింపులు చేయొచ్చు. ఈ ఫీచరు ప్రస్తుత యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారానే పనిచేస్తుంది. అంటే సీబీడీసీకి విడిగా క్యూఆర్ కోడ్‌ల అవసరం ఉండదు.అనుసంధానమై ఉన్న ఖాతా నుంచి సీబీడీసీ వాలెట్‌లోకి కరెన్సీని లోడ్ చేయాలి.సీబీడీసీ వాలెట్ ఉన్న ఏ వ్యక్తికైనా డిజిటల్ కరెన్సీని బదిలీ చేయొచ్చు.

సీబీడీసీ క్యూఆర్ ఆధారిత చెల్లింపులను ఎవరికైనా చేయొచ్చు. ఎవరి నుంచైనా పొందొచ్చు.వ్యాపారులకు సైతం యూపీఐ లేదా సీబీడీసీ క్యూఆర్ ఆధారిత చెల్లింపులు చేయొచ్చు.అవసరం అనుకుంటే డిజిటల్ కరెన్సీని తిరిగి అనుసంధానం చేసి ఉన్న ఖాతాకు క్రెడిట్ చేసుకోవచ్చు.అలాగే, డిజిటల్ కరెన్సీ వల్ల ఏ విధంగాను మోసపోయే అవకాశం ఉండదు. బిట్ కాయిన్ వంటి కరెన్సీలలో ఈ-రూపాయిలు ఆర్థిక ప్రమాదానికి అవకాశం లేదు. ఈ-రూపాయిల వినియోగం వల్ల ప్రభుత్వానికి కూడా చాలా డబ్బు ఆదా అవుతుంది. ఎందుకంటే కాగితపు నోట్ల విషయంలో ముద్రణ, పంపిణీ, నిల్వకు ఎటువంటి ఖర్చు ఉండదు. కాగితంపై ఆధారపడటాన్ని తగ్గించడం వల్ల పర్యావరణం కూడా ఆదా అవుతుంది.

# ఆహారం... ఒంటబట్టించుకుందామా..!

ఎవరైనా ఉండాల్సిన దానికంటే మరీ పీలగా కనిపిస్తూ ఉంటే అడిగే ప్రశ్న ఒకటుంది. "ఏంటి బాగా తినడం లేదా" అని. ఒకవేళ బాగానే తింటున్నానే అనే జవాబు వస్తే... "మరి తిన్నది ఒంటబట్టడం లేదా... ఒకసారి చూపించుకోకపోయావా?" అని. మనం తిన్న ఆహారం సక్రమంగా జీర్ణమై... అది సరిగా ఒంటికి పడుతుంటే మనం చాలా ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క. కానీ తిన్నది అరగడం లేదా అన్న ప్రశ్న కొన్నిసార్లు నిందాపూర్వకంగా వినిపించవచ్చు. కానీ ఒంటికి పట్టడం లేదా అన్న ప్రశ్న మాత్రం సానుభూతితో వేసేదే. తిన్న ఆహారం ఒంటికి పట్టకపోతే తొలిదశల్లో ఒక చిన్న సమస్యే. కానీ అశ్రద్ధ చేస్తే అదో పెద్ద సమస్య అవుతుంది. దాంతో ఎన్నో ఇబ్బందులూ, ఇక్కట్లూ వస్తాయి. తిన్నది ఎలా ఒంటికి పడుతోంది మొదలుకొని ఒంటబట్టకపోతే వచ్చే సమస్యలూ వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కోసం ఈ కథనం.

మనం తీసుకున్న ఆహారం జీర్ణమయ్యాక... పేగుల నుంచి రక్తంలోకి వెళ్లి... అన్ని రకాల పోషకాలు, ఖనిజాలు, లవణాలు అన్ని కణాలకూ చేరతాయి. ఒకవేళ అలా చేరకపోవడాన్ని ఆ సమస్యను 'మాల్‌అబ్జార్‌ప్షన్' అంటారు.

**జీర్ణక్రియ విధానం...** మనం తీసుకున్న ఆహారం చక్కగా అరిగే ప్రక్రియనే జీర్ణక్రియ అంటారు. కానీ అలా జీర్ణం కాకపోతే రకరకాల అనారోగ్యాలు వస్తుంటాయి. ఆహారాన్ని నోట్లో పెట్టుకుని నమలడం మొదలుపెట్టినప్పుడే జీర్ణక్రియ మొదలవుతుంది. ఎందుకంటే... మన పళ్లతో నమలటం వల్ల ఆహారాన్ని మరింత చిన్న చిన్న భాగాలుగా మనందరమూ చేస్తుంటాం. ఈ ప్రక్రియలో జీర్ణక్రియకు నోట్లో ఊరే లాలాజలం తోడ్పడుతుంది. ఇందులోని (సెలైవాలోని) కొన్ని ఎంజైములు ఆహారాన్ని మరింత చిన్నచిన్న రేణువులుగా చేస్తాయి. పొట్ట లేదా ఉదరం ఒక మిక్సర్‌లాగ పనిచేసి, అక్కడ ఊరే హైడ్రోక్లోరిక్ ఆమ్లం సహాయంతో ఆహారమంతా బాగా కలిసిపోయేలా చేస్తుంది. నోటిలోనూ, కడుపులోనూ జరిగే జీర్ణక్రియ కొంత యాంత్రికంగా జరుగుతుంది. అంటే పళ్ల ద్వారా నమిలే ప్రక్రియ యాంత్రికప్రక్రియ అనుకోవచ్చు. ఆ తర్వాత మరికొంత రసాయనికంగా కూడా జరుగుతుంది. అంటే లాలాజలంలోని ఎంజైముల ప్రభావం వల్ల జరిగే క్రియలన్నమాట. అలా పాక్షికంగా జీర్ణమైన ఆహారం... మన అన్నవాహికలో చేరే సమయానికి ఇంకా 'అబ్జార్‌ప్షన్' ప్రక్రియ మొదలుకాదు. అక్కడ కొద్దిపాటి ఘనరూపంలో ఉన్న ఈ పదార్థం చిన్నపేగులలోకి ప్రవేశించగానే అక్కడ ఉండే ఎంజైములు, పాంక్రియాటిక్ ఎంజైములు, పైత్యరసం (బైల్‌జ్యూసెస్)... వీటన్నిటి కారణంగా ఆహారం మరింత చిన్నచిన్న రేణువులుగా మారి, రక్తంలోకి విలీన మయ్యే స్థితికి చేరుకుంటుంది. ఈ ప్రక్రియకు చక్కెర పదార్థాలు, అమైనో యాసిడ్లు, ఫ్యాటీ యాసిడ్లు కూడా సహాయపడతాయి. ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ నెమ్మదిగా చిన్న పేగుల మొదటి భాగం నుంచి ప్రారంభమై చిన్నపేగు చివరిభాగం వరకు కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో బి 12 విటమిన్ తప్ప మిగతావన్నీ 'ప్రాగ్జిమల్ చిన్నపేగు' భాగంలో ఇంకుతాయి. చిన్నపేగు చివరి భాగమైన 'ఇలియం'లో బైల్ సాల్ట్స్ ఇంకిపోతాయి. చిన్నపేగులో కోటానుకోట్ల సంఖ్యలో ఉండే 'మైక్రోవిల్లీ' అనే మన చిటివేళ్లలా కనిపించే అత్యంత సన్నటి (మైక్రోస్కోపిక్) ప్రొజెక్షన్స్ ఉంటాయి. వీటిని చాపలా పరిస్తే చిన్నపేగు వైశాల్యం దాదాపు 500 చదరపు అడుగుల పైమాటే! కానీ అవన్నీ కేవలం అర చదరపు మీటరు ప్రాంతంలో కుదించుకుపోయి ఉంటాయి. చిన్నపేగు లోని మొదటి భాగాన్ని డియోడనమ్ అంటారు. చిన్నపేగులోని ఎక్కువ భాగాన్ని ఇది ఆక్రమించి ఉంటుంది. ఎంజైములు ఇక్కడే స్రవిస్తాయి. ఇక్కడే సుక్రోజ్, మాల్టేజ్, లాక్టేజ్ విడుదల అయ్యి ఆహారాన్ని చక్కెర రూపంలోకి మారుస్తాయి. చిన్నపేగుల్లో స్రవించే పెప్టిడేజ్ అనే ఎంజైమ్ ప్రోటీన్లు అమైనో యాసిడ్స్‌గా మారుస్తుంది. లైపేజ్ అనే ఎంజైమ్ కొవ్వు పదార్థాలను గ్లిజరాల్, ఫ్యాటీ యాసిడ్లుగా మారుస్తుంది. లాక్టోజ్ అనేది పాలల్లో ఉండే చక్కెరపదార్థం. లాక్టేజ్ అనే ఎంజైమే లేకపోతే మన జీర్ణప్రక్రియలో పాలు లేదా పాలపదార్థాలు అరగనే అరగవు. అలా చేసుకోలేకపోతే కడుపులో గ్యాస్ నిండినట్లయి కడుపు ఉబ్బరం వంటి భావన కలుగుతుంది. కడుపు నిండుగా ఉన్నట్లుగా, ఆనారోగ్యంగాను ఉన్న ఫీలింగ్ ఉంటుంది. లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ అనే సమస్య ఉన్నప్పుడు పాలు జీర్ణం కాకపోవడంతో ఇలాంటి సమస్యలు ఏర్పడతాయి. కొందరిలో విరేచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది. ఆహారం డియోడనమ్‌లోకి చేరగానే... కొన్ని హార్మోన్ల ప్రభావంతో బైల్ ఉత్తేజితం కావడం, పాంక్రియాటిక్ స్రావాలు స్రవించడం జరుగుతుంది. కాలేయం, పిత్తాశయాల నుంచి 'బైల్' స్రావం డియోడనమ్‌కు చేరి... అక్కడున్న కొవ్వుముద్దల పరిమాణాన్ని చిన్న చిన్న గోళాల సైజుకు మారుస్తుంది. చిన్నపేగులు ఆహారాన్ని పూర్తిగా ఇంకిపోయేలా చేసుకోవాలంటే... అది అత్యంత చిన్న రేణువులుగా ఉండితీరాలి. అలా జరగనప్పుడు దాన్ని అజీర్ణం / అజీర్తిగా పరిగణించవచ్చు. జీర్ణప్రక్రియ అనేది క్రమంగా ఒకదానితో మరొకటి ముడిపడిన అత్యంత సంక్లిష్ట ప్రక్రియ. అందుకే జీర్ణ వ్యవస్థ ఓ అతి పెద్ద వ్యవస్థగా చెప్పవచ్చు. ఆ వ్యవస్థలోగాని, జీర్ణప్రక్రియల వరసల్లోగాని ఇక్కడైనా తేడా వస్తే అది అజీర్ణానికి దారి తీసి, ఒంటికి పట్టని పరిస్థితులు ఏర్పడతాయి. అలా ఆబ్సార్‌ప్షన్ సమస్య వస్తుంది.

**పరీక్షలు:** కొన్ని రక్తపరీక్షలు, మల పరీక్ష, ఎండోస్కోపీ, రేడియలాజికల్ పరీక్షలతో ఆహారం ఇంకకుండా పోవడానికి గల కారణాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా చికిత్సలు చేయాల్సి ఉంటుంది.

**చికిత్స :** చికిత్సలో రకరకాల పోషకాలు (న్యూట్రియంట్స్, విటమిన్లు), ఖనిజ లవణాలు (మినరల్స్, ఎలక్ట్రోలైట్లు), ద్రవాలు (ఫ్లూయిడ్లు) చాలా అవసరం. అహారాన్ని ఇంకేలా చేసుకునే అబ్జార్‌ప్టివ్ సర్‌ఫేస్ (చిన్నపేగుల్లో నుంచి రక్తంలోకి ఆహారాన్ని శోషణ చేసే ఉపరితలం) దెబ్బ తిన్నా, అక్కడ సర్జరీ అవసరమయినా ఎక్కువ రోజుల పాటు చికిత్స అవసరమవుతుంది. అవసరాన్ని బట్టి పాంక్రియాటిక్ ఎంజైముల వంటి వాటిని నోటిద్వారా అందచేయాలి. కొన్ని సందర్భాలలో ఆహారనియమాలను ఖచ్చితంగా పాటింపజేయాల్సి రావచ్చు. సీలియాక్ వ్యాధి లేదా లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వస్తే కొన్ని రకాల ఆహారపదార్థాలను ఎప్పటికీ తీసుకోకూడదు. బ్యాక్టీరియా విచ్చలవిడిగా పెరిగి, ఇన్‌ఫెక్షన్ల వంటివి సర్వసాధారణంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల తగ్గుతాయి. వీటి వాడకం వల్ల క్రిములు పోతాయి. క్రోన్స్ లింఫోమా, టీబీ వంటి వాటికి తగు చికిత్స అందించాల్సి ఉంటుంది. ప్రోబయోటిక్స్ వాడటం ద్వారా పేగులలో జీర్ణక్రియకు ఉపయోగపడే మంచి బ్యాక్టీరియా వృద్ధిచెంది పరిస్థితి బాగా చక్కబడుతుంది. మాల్ ఆబ్సార్‌ప్షన్‌లో ఈ కింద పేర్కొన్న లక్షణాలు మనకు కనిపిస్తాయి. అవి... ˇనీళ్ల



విరేచనాలు (డయేరియా)ˇకడుపు ఉబ్బరంగా ఉండటంˇకడుపు పట్టేసినట్టుగా ఉండటంˇబరువు తగ్గడంˇఆయా విటమిన్లు, ఖనిజ లవణాల ఏయే అనారోగ్యాలు కనిపించాలో అవి కనిపించడం (ఉదాహరణకు ఐరన్ అందకపోవడం వల్ల రక్తహీనత (అనీమియా) ఏర్పడటంˇచర్మం పాలిపోయినట్లుగా కనిపించడం ˇజింక్ వంటి పోషకాలు అందకపోవడం వల్ల జుట్టు ఊడిపోవడం ˇవిటమిన్%--%ఏ అందక రేచీకటి రావడంˇవిటమిన్ కె లోపం కారణంగా రక్తస్రావం ఆగకపోవడంˇక్యాల్షియమ్ లోపం వల్ల ఆస్టియోపోరోసిస్ˇతీవ్రమైన నీరసం, నిస్సత్తువ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**కారణాలు :**ˇచిన్నపేగుల్లో ఏవైనా సమస్యలుంటే మాల్‌అబ్జార్‌ప్షన్‌కు ప్రధానంగా అవి కారణం కావచ్చు. చిన్న పేగుల్లో సమస్య వల్ల...

అంటే కొందరిలో జియార్డియా అనే ఏకకణ జీవులు లేదా మరికొన్ని రకాల క్రిములు పేగుల్లోకి చేరడం, హెచ్ఐవీ, టీబీ, విపుల్స్ డిసీజ్ వల్ల పేగుల్లోంచి ఆహారం సరిగా రక్తంలో కలవకపోవచ్చు. దాంతోపాటు ఒక్కోసారి పేగుల్లో ఉండే బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య రావచ్చు. ˇకొందరిలో తీవ్రమైన కాలేయ సమస్య ఉన్నప్పుడు, పేగుల్లోకి బైల్, పాంక్రియాటిక్ జ్యూస్ సరిగా ప్రవహించకపోవడం వల్ల కూడా ఆహారం సరిగా ఒంటపట్టకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో మట్టి రంగులో విరేచనం అవుతుంది. ఇది ఒకింత జిగటగా ఉంటుంది.

**ˇవిటమిన్- కె తగ్గితే అప్పుడప్పుడు విరేచనంలో రక్తం కూడా కనపడవచ్చు.**

ˇకొంతమందికి గోధుమ సరిపడదు. ఇలా గోధుమ వల్ల అలర్జీ రావడాన్ని గ్లుటెన్ ఇన్‌టాలరెన్స్ అంటారు. (దీనినే సీలియాక్ వ్యాధి అంటారు). మరికొందరికి ఆవుపాలు, సోయాపాలు పడకపోవచ్చు. అలాగే... ఫ్రక్టోజ్ ఇన్‌టాలరెన్స్, క్రోన్స్ వ్యాధి, రేడియేషన్ ఎంటెరైటిస్, లాక్టోజ్, సుక్రోజ్ లోపించడం. పేగులలో ఉండే ఫిస్టులా, చిన్నపేగులు అతిగా స్పందిస్తూ ఉండటం,

డైవర్టిక్యులోసిస్, లింఫోమా, ఐపిఎస్ఐడి వంటి పేగు క్యాన్సర్లు, ఇసినోఫిలిక్ గ్యాస్ట్రోఎంటిరైటిస్, సిస్టమిక్ ఎమిలోయిడోసిస్ వంటివాటితో పాటు, డయాబెటిస్, హైపర్‌థైరాయిడిజమ్ వంటి జబ్బులు కూడా మాల్‌అబ్జార్‌ప్షన్‌కి కారణం కావచ్చు. ˇకొన్ని రకాల మందులు సరిపడకపోవడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య వస్తుంది.

# ఆరోగ్యం..ఆనందం కావాలంటే ఆనాటి ఆటలే బెస్ట్













మనవళ్లు, మనవరాళ్ల ముద్దుముద్దు మాటల్ని చూసి తెగ మురిసిపోతుంటారు అమ్మమ్మలు, తాతయ్యలు. వాళ్లతో ఆడిపాడుతూ మరోసారి బాల్యంలోకి తొంగిచూస్తారు. అడిగిందల్లా కొనిస్తూ, వెరైటీ వంటకాలు తినిపిస్తూ గారాబంగా చూసుకుంటారు. అందుకే సెలవులొస్తే అమ్మమ్మలు, నాన్నమ్మలు దగ్గరికే పరిగెడతారు పిల్లలు. కానీ, ఈమధ్య పిల్లలు స్మార్ట్‌ఫోన్లో పడి గ్రాండ్‌పేరెంట్స్‌కి టైం ఇవ్వట్లేదు. అలాంటి పిల్లలకి దగ్గరవ్వాలంటే ఈ ఆటలు బెస్ట్ ఆప్షన్. పిల్లలకి ఆటలే ప్రపంచం..అందుకే వాళ్లకి దగ్గరవడానికి అమ్మమ్మలు తాతయ్యలు వాళ్ల ప్రపంచంలోకి దూరాల్సిందే. ఇలా వాళ్లని గేమ్స్‌తో ఎంగేజ్ చేస్తే ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటంతో పాటు పిల్లల మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుంది. పెద్దలకి కూడా ఎక్సర్‌సైజ్ అవుతుంది.ఏదైనా ఇంట్రెస్టింగ్గా అనిపిస్తేనే పిల్లలు ఆసక్తి చూపిస్తారు. అందుకే పిల్లలతో ఆటలంటే గ్రాండ్ పేరెంట్స్ రొటీన్కి భిన్నంగా ప్లాన్ చేయాలి. అలాగని బుర్ర బద్దలు కొట్టుకోవాల్సిన పనేం లేదు. ఒకప్పటి మన ట్రెడిషనల్ గేమ్స్ని పిల్లలతో ఆడిస్తే చాలు. వామనగుంటలు, చెమ్మ చెక్క, అచ్చెనగిల్లలు, చైన్చైన్, నేలాబండ లాంటి ఆటల్ని పిల్లలకి పరిచయం చేస్తే వాళ్ల చైల్డ్‌హుడ్ని మెమరబుల్గా మార్చినట్టే.

**వామన గుంటలు :** ఇది ఇద్దరు ఆడే ఆట. పిల్లలకి ఈ ఆట నేర్పడం వల్ల ఐ.క్యూ. లెవల్స్ పెరుగుతాయి. పెద్దలకీ పాత జ్ఞాపకాలన్నీ కళ్లముందుకొస్తాయి. ఈ ఆట కోసం చాక్‌పీస్తో నేలపై దీర్ఘ చతురస్రాకారంలో ఒక డబ్బా గీయాలి. ఆ డబ్బాకి అడ్డంగా రెండు వరుసలు చేయాలి. దానికి ఒకవైపు ఏడు , మరో వైపు ఏడు గుంటలు గీయాలి. ఇప్పుడు ఒక్కొక్కరూ 49 చింతపిక్కలు లేదా శెనగలు, సీతాఫలం గింజలు తీసుకోవాలి. ఇద్దరూ ఆ బాక్స్కి చెరోవైపు కూర్చొని వాళ్ల దగ్గరున్న గింజల్ని ఏడుఏడు చొప్పున ఒక్కో బాక్సో నింపాలి. ఆ తర్వాత ఆట మొదలుపెట్టే వ్యక్తి తనవైపు డబ్బాల్లో తనకి నచ్చిన గుంటలో గింజలు తీసి మిగిలిన ఒక్కోటి వేస్తూ ఉండాలి. ఆ గింజలన్నీ అయిపోయాక తర్వాత గుంటలో గింజలు తీసి మిగతా వాటిల్లో వేయాలి. అలా రెండోసారి వేస్తున్నప్పుడు ఖాళీ గుంట తగిలితే దాని తర్వాత గుంటలోని గింజలన్నీ తీసుకోవచ్చు. ఇలా ఆడుతూ పోతే చివరిగా ఎవరి దగ్గర ఎక్కువ గింజలు ఉంటే వాళ్లే విన్నర్. వామన గుంటల బోర్డ్ కూడా మార్కెట్లో దొరుకుతుంది.

**చెమ్మ చెక్క :** ఈ ఆట ఆడుతున్నంతసేపు ఉత్సాహం రెట్టింపవుతుంది పిల్లల్లో. ఇల్లంతా సందడిగా మారుతుంది కూడా. ఇద్దరితో మొదలుపెట్టి ఐదారుగురు వరకు ఈ ఆట



ఆడొచ్చు. "చెమ్మచెక్క చారడేసి మొగ్గ. అట్లు పోయంగ. ఆరగించంగ" లాంటి పాటలతో మొదలయ్యే ఈ ఆట పిల్లల ఫిజికల్ యాక్టివిటీని పెంచుతుంది. అలాగే డిఫరెంట్ రైమ్స్తో ఆడే ఈ ఆట వల్ల పిల్లల్లో మెమరీ పవర్ కూడా పెరుగుతుంది.

**అచ్చెనగిల్లలు :** ఐదు నున్నటి రాళ్లతో ఆడే ఆట ఇది. దీన్ని జంటలుగా లేదా సింగిల్గా ఆడొచ్చు. ఒక రాయిని పైకి విసిరి కింద రాళ్లని పట్టుకోవాలి. అలా పట్టుకునేటప్పుడు పైకి విసిరిన



రాయిని కూడా కింద పడకుండా పట్టుకోవాలి. మొదట ఒకటి , రెండు, మూడు, నాలుగు పట్టుకోవాలి. చివరి దశలో అరచేతిలో రాళ్లు పట్టుకుని పైకి విసరాలి. వెంటనే అరచేతిని బోర్లా తిప్పి, చేతి వేళ్లపై వాటిని ఆపాలి. తిరిగి అరచేత్తో పట్టుకోవాలి. ఎవరెన్ని గిల్లలు ఎక్కువగా పట్టుకుంటే వాళ్లే విన్నర్. ఈ ఆటవల్ల పిల్లల్లో కాన్సన్‌ట్రేషన్ పెరుగుతుంది. డిజిట్స్ కూడా బాగా గుర్తుపెట్టుకుంటారు.

**నేలాబండ :** ఈ ఆటలో ఎంత ఎక్కువమంది పాల్గొంటే అంత మజా. పంటచెక్కలు వేసి గా ఈ ఆటలో దొంగ ఎవరో డిసైడ్ చేస్తారు. ఆ దొంగని నేల కావాలా? బండ కావాలా? అని అడుగుతారు. దొంగ నేలంటే మిగిలినవాళ్లంతా బండ మీద



నిల్చోవాలి. మధ్యమధ్యలో బండపై ఉన్నవాళ్లు దొంగకి ఛాలెంజ విసురుతూ నేలపైకి వస్తారు. వాళ్లు తిరిగి బండపైకి వెళ్లేలోగా దొంగ పట్టుకుంటే- చిక్కిన వాళ్లు దొంగవుతారు.

**చైన్చైన్ :** పిల్లల ఫిజికల్ యాక్టివిటీ పెంచాలంటే గ్రాండ్ పేరెంట్స్ ఈ ఆట కచ్చితంగా ఆడించాల్సిందే. ఈ ఆటని ఎంతమందైనా ఆడొచ్చు. ఈ ఆటలో ఒకరిచేతులు మరొకరు పట్టుకుని వరుసగా నిల్చుంటారు అందరూ. వాళ్లలో ఒకరు ఆ చేతుల లింక్ని విడదీసి బయటకి రావాలి. అలా తమ బలాన్ని అంతా ఉపయోగించి ఆ చేతి లింక్ని తప్పించిన వాళ్లు కింగ్ అవుతారు.



# అక్రమ నిర్మాణాలపై మౌనమేల.?

- నోటీసులు ఇచ్చినఆగని అక్రమ నిర్మాణాలు
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అనుమతులు లేకుండా అదనపు అంతస్థులు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- నిద్రమత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు
- బిల్డింగ్ యజమానులతో కుమ్మక్కయ్యారని ఆరోపణలు

**నాచారం (ప్రశ్న న్యూస్)** పేదవాడు ఏదైనా ఒక ఇల్లు నిర్మించాలి అంటే ఎన్నో అనుమతులు ఉండాలి. అలాంటి ప్రాసెస్ అంత పేద ప్రజలకు మాత్రమే. అదే బడా బాబులు ఇల్లు నిర్మించాలి అంటే రూల్స్ పాటించనక్కర్లేదు. లక్షల్లో లంచాలు ఇస్తే చాలు ఎంతటి భవనాలను అయిననిర్మించుకోవచ్చు. కాప్రా సర్కిల్ పరిధిలోని నాచారం డివిజన్లోని కౌండిన్య నగర్ పక్కింటి నెంబర్ 4-4-42/88 లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. కళ్లేదుటే నిబంధనలు ఉల్లంఘించి భవనాలు వెలుస్తున్నాయి. వీటిని పట్టించుకోవాల్సిన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, జోనల్ కమిషనర్ , డిప్యూటీ కమిషనర్ ఉదాసీనత వైఖరి ప్రదర్శిస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కిల్లో అక్రమ భవన నిర్మాణాలు,బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేపట్టాలంటే ముందుగా టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతులు తప్పనిసరి. అధికారులు అనుమతులు జారీ చేసే ముందు నిర్మాణ స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. ముందస్తు అవసరాల దష్ట్యా డ్రైయినేజీ కాలువలు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు , ఏ పార్కింగ్ ఏర్పాటు తదితరుల నిబంధనలు టౌన్ ప్లానింగ్ ,మున్సిపల్ నిబంధనలకు లోబడి ఉండాలి. ప్రతి భవనం ఐదు అడుగులు మేర స్థలాన్ని సంబంధిత యజమానులు వదిలి నిర్మాణాలు చేపట్టాలి. అధికారులు స్థలానికి సంబంధించిన పత్రాలన్నింటినీ పరిశీలించాకే అనుమతులు మంజూరు చేయాల్సి ఉంది. అయితే కాప్రా సర్కిల్లో ఇలాంటి నిబంధనలు మచ్చుకైనా కన్పించలేదనే విమర్శలు ఉన్నాయి. బహుళ అంతస్తుల నిర్మాణదారులు నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి యథేచ్ఛగా నిర్మాణాలు చేసేస్తున్నారు. భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా నిబంధనలు తుంగలో





తొక్కుతూ నిర్మాణాలు చేసేస్తున్నారు. స్టిల్ 2 అంతస్తులకు మాత్రమే అనుమతి తీసుకుని దానిపై ఐదు అంతస్తుల వరకు నిర్మించేస్తున్నారు. వాణిజ్య సముదాయాలు, పెద్దపెద్ద భవనాలకు పార్కింగ్ కోసం సెల్లార్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా అలాంటిదేమీ ఉండడంలేదు. రెండు అంతస్తులు నిర్మించడమే కాకుండా భవనాన్ని ఏకంగా 5 అంతస్తుల వరకు అక్రమ భవన నిర్మాణాలు నిర్మించేస్తున్నారు. ఇలా సర్కిల్లో కార్పొరేటర్ల సహకారంతో బిల్డర్లు అనేక భవన నిర్మాణాలు నిబంధనలకు తిలోదకాలు ఇచ్చే నిర్మించేస్తున్నారు. ఇప్పటికైనా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, టౌన్ ప్లానింగ్ అధికారులు రెండు నోటీసులు జారీ చేసి కూడా ఇప్పటివరకు కూల్చకుండా ఉండడం వెనుక భారీగా లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాపర సర్కిల్



టౌన్ ప్లానింగ్ అధికారులు కలిదిబెళ్ళు కబుర్లు చెప్పి కాలయాపన చేయకుండా ఈ అక్రమ నిర్మాణాలుపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


12 ప్రజాప్రశ్న
కాసులు ఇస్తే ఎలాగైనా కట్టుకోవచ్చు

# క్యాన్సర్ కన్నా కేసీఆరే డేంజర్

## - మూడోసారి వస్తే థర్డ్ స్టేజ్ క్యాన్సరే

**చేవెళ్ల (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవల దండుపాళ్యం ముఠా జాబితాను ప్రకటించారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ బూత్ మేళా కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఆయనతో పాటుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జితేందర్ రెడ్డి కూడా ఆయన వెంట ఉన్నారు. తొలుత వారు చాకలి ఐలమ్మ, సర్దార్ పాపన్న, దొడ్డి కొమురయ్య, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సభలో మాట్లాడారు. జితేందర్ రెడ్డిది లక్కీ హ్యాండ్ అని చేవేళ్లలో బీజేపీ తప్పకుండా గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దళితబంధు పేరుతో 30 శాతం కమీషన్ తీసుకుంటూ ఎస్సీల పొట్ట కొడుతున్న మూరు?డు కేసీఆర్ అని తీవ్ర ఆరోపణలు చేశారు. క్యాన్సర్ కంటే ముఖ్యమంత్రి కేసీఆరే డేంజర్ అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. క్యాన్సర్ మూడో దశకు చేరితే ఎంత డేంజరో కేసీఆర్ మూడోసారి సీఎం అయితే అంతకంటే పెద్ద డేంజర్ అని పోల్చారు. ప్రజల్ని నట్టేట ముంచిన బీఆర్ఎస్కు ఓటేస్తారా? అని అడిగారు. ఉద్యమాలు చేస్తూ జైలుకు వెళ్లి వస్తున్న బీజేపీ నేతలకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో రామరాజ్యం తేవడమే తమ లక్ష్యమని అన్నారు. సీఎం కేసీఆర్ ది దంతా పెగ్గుల భాగోతమే అని, సీఎంగా కేసీఆర్ ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు.

### దళితులంటే కేసీఆర్ కు చిన్నచూపు

ముఖ్యమంత్రి అసలు ఎస్సీ నియోజకవర్గాల్లో ఓట్లు అడిగేందుకు అనర్హుడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. దళితులకే కాకుండా ఏ ఒక్క సామాన్యుడికి, పేదవాడికి కూడా కేసీఆర్ చేసింది ఏమీ లేదని అన్నారు. యువరాజుకి, యువరాణికి మాత్రం కోట్ల రూపాయల భూముల్ని అప్పచెప్తున్నాడని



ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రజల పొట్టకొడుతూ, ఆయన ఇంట్లోని ఖజానా నింపుకుంటున్నాడని ఆరోపణలు చేశారు. మరో బీజేపీ నేత జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీలు లేదా దళితులపై జితేందర్ రెడ్డికి ఇప్పటికీ చిన్నచూపుగానే ఉందని అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తా దళితబంధు ఇస్తా అంటూ ఎన్నో మాయమాటలు చెబుతూ కేసీఆర్ ఇప్పటికే వారికి తీరని అన్యాయం చేశారని అన్నారు.

# ఏఎంసీ ఎన్నికల్లో అధ్యక్షన్ని బరిలో తలసాని శంకర్ యాదవ్

- అసోసియేషన్ ఎన్నికల్లో మనసత్తా చాటాలి
- మన ఐక్యత పదిమందికి తెలియాలి.
- రేపు జరగబోయేది కురుక్షేత్రమే
- యుద్ధానికి సిద్ధం కాండి.
- గెలుపు తర్వాత అన్ని సమస్యలకు చెక్.
- అధైర్యపడొద్దు, సమయస్ఫూర్తితో వ్యవహరించండి.నాతో మీరు, మీతో నేను,అందరి ఎజెండా మార్కెట్ అభివృద్ధి





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నింగినుంచి నేలకు దిగిన కూరగాయల ధరలు.కానీ మార్కెట్లో మాత్రం అసోసియేషన్ ఎన్నికలు హీట్ తారాస్థాయికి చేరింది.గడిచిన మూడు రోజుల నుంచి సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ తాజా మాజీ జనరల్ సెక్రటరీ తలసాని శంకర్ యాదవ్అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సారి తలసాని శంకర్ యాదవ్ అసోసియేషన్ ఎన్నికలో అధ్యక్షుడు పదవిరేసు లో ఉన్నట్లు ప్రకటించారు.అలాగే ట్రైడర్స్ మద్దతు తెలియజేయాలని పేరు పేరునా విజ్ఞప్తి చేశారు.నిన్న బోయిన్పల్లి మార్కెట్లో టీవీ 44 షాపులో ఏర్పాటు చేసిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగతంలో నేను ఒంటరిగా మార్కెట్ మొత్తం తిరిగి సమస్యలు పరిష్కారం చేసిన విషయం అందరికి తెలిసిందే.కానీ కొన్ని మిగిలిన విషయం వాస్తవమేనని వాటిని గెలిచిన తరువాత దఫాలువారిగా సమస్యలు తీరుస్తామని ఆయనమాటిచ్చారు.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో గతంలో కన్నప్రస్తుతం అరవెల్స్ అధికంగా రావడంతో, స్థలంచిన్నదై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అదిగాక మార్కెట్ ని అష్టాద్రిగబంధం చేస్తున్న ట్రాఫిక్ జామ్ పెద్ద మార్కెట్ ట్రైడర్స్ కి తలనొప్పిగా మారిందని, అందుకే మొదటి నుంచి నేను చెప్పేదిబోయిన్పల్లి మార్కెట్ యార్డు కిమూడు దారిలు ఉంటే సమస్యఆటోమేటిగ్గా పారద్రోలుతుంది. యార్డు అధికారులకు, కమిటీ చైర్మన్లకు గతంలో వారి దృష్టి కి తీసుకువెళ్లిన సందర్భాలు కోకొల్లలు, అయిన కూడా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది మార్కెట్.ఇప్పటికైనా అందరంఒక్కటై రేపటి అధ్యక్షుడు గెలుపుకు పునాది వేసి, అందరూ ఆశ్చర్యపోయే విధంగా మనఐక్యత చాటాలి.గతంలో బోయిన్పల్లి మార్కెట్లో నూట డెబ్బై నాలుగు షాపులు ఉంటే ప్రస్తుతం గ్రౌండ్లో ఐదోందల పైచిలుకు సంఖ్య గణనీయంగా పెరిగింది అంటే ఎవరు ప్రోత్సాహంతో ఈ పాపం వోడికట్టారు .ముఖ్యంగా బోయిన్పల్లి మార్కెట్లో దుకాణాల ముందు కిరాయి దారులకు కిరాయి ఇస్తున్నారు.వారి పూర్తి వివరాలు ఏమైనా ఉన్నాయా అంటే ఉండవు,మనకి మాత్రం కిరాయి వేస్తే చాలు అనుకునే వాళ్ళు ఎక్కువైపోయారు.గతంలో నా సోదరుడు తలసాని నర్సింగ్ యాదవ్ ఓ హమాలీ కి కిరాయి ఇవ్వడంతో ఆ వ్యక్తి కుచ్చు టోపీ పెట్టాడు.చేసేది ఏమీ లేకఆసామిలకు తన సొంత డబ్బులు ఇచ్చి ఆ పాపాన్ని తుడుచుకున్నాడు.ఇలాంటి సంఘటననే గత మూడేళ్ల క్రితం శ్రీశైలం లైసెన్స్ ఓనర్ని అగ్రా రైతు (ఆలుగడ్డ) హైదరాబాద్ కలెక్టర్ ద్వారా నోటీసులు జారీ చేసిన విషయం విదితమే.ఇలామార్కెట్లో నేరాలు జరుగుతున్నాయి.ఇప్పటికైనా మనందరం కలిసిప్రతి షాపు యజమాని తనకు కేటాయించిన దుకాణం ముందు ఇద్దరు వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ,అలాగే కిరాయి దారుని పూర్తివివరాలు(ఆధార్ కార్డు, పరిత్రెత్ర ప్రూఫ్స్)ట్రైడర్స్ వద్ద కల్గి ఉండాలని తన అభిప్రాయం వ్యక్తం చేసిన తలసాని శంకర్ యాదవ్.సమావేశం అనంతరం ఎన్.ఎం.సి శ్రీనివాస్ ఆధ్వర్యంలోతలసాని శంకర్ యాదవ్ ని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.అలాగే తిరుపతి యాదవ్కూడా శంకరన్నని శాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్బిటి.బాలమల్లు,ఎం.వీ.సి దేవేందర్, అద్దాల శ్రీనివాస్, బిక్షపతి, సిహెచ్.హనుమంతురావు,జె.వీ.ఆర్ హనుమంతరావు, చంద్రశేఖర్,జె.సత్యనారాయణ,సి 2అంజి, శ్రీశైలం పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# కోనేరు చిన్ని బిఆర్ఎస్ పార్టీలోకి రావడం పార్టీకి మరింత బలం

## - ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

- కేసీఆర్ మళ్ళీ సీఎం చేయడమే అంతిమ లక్ష్యం
- జిల్లాలో 5 స్థానాలు గెలవడం ఖాయం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయి





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) బిజెపి పార్టీ ని వీడి బిఆర్ఎస్ లో చేరబోతున్న కోనేరు సత్యనారాయణ (చిన్ని) నివాసంలో ఏర్పాటుచేసిన అల్పాహారం విందుకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేసి ఎంతో సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరున్న కోనేరు సత్యనారాయణ (చిన్ని) ని బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా స్వాగతం పలుకుతున్నామన్నారు. జిల్లాలోని ఇది ఒక శుభ పరిణామమని, కోనేరు కుటుంబం జిల్లాలో సుపరిచితమని, అనేక మందికి సేవలు అందించిన కుటుంబమని, జిల్లా నలుమూలలా పరిచయం ఉన్న కోనేరు కుటుంబం బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీకి లాభం జరుగుతుందన్నారు. కోనేరు సత్యనారాయణ తండ్రి కోనేరు నాగేశ్వరరావు మంత్రిగా జిల్లాకు అనేక సేవలు చేశారని ఆయన గుర్తు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ తమ మధ్య స్నేహ సంబంధ ఉందన్న ఆయన బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీఎం కేసీఆర్ పిలుపుతో పార్టీలో చేరడానికి కోనేరు సత్యనారాయణ (చిన్ని) నిర్ణయం తీసుకున్నందుకు స్వాగతం పలుకుతున్నామని, కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగతంగా పార్టీ తరపున జిల్లాలో వారి అనుభవాన్ని ఉపయోగించుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, ఏ పార్టీలోనైనా టికెట్ ఇచ్చే వరకు పోటీ ఉంటుంది ఆ తర్వాత కలిసిపోక తప్పదన్నారు. అందరం కలిసి పనిచేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో వర్గాలకు తావులేదన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోని 5 స్థానాలలో బిఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలవబోతున్నదని ఆయన అన్నారు. కోనేరు సత్యనారాయణ చిన్ని మాట్లాడుతూ సొంత పార్టీలోకి వచ్చినంత ఆనందం ఉందని, అందరూ కూడా తన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని బలపడనీయవద్దని బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్టు ఆయన తెలిపారు. భద్రాద్రి జిల్లాలో రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఐదుకు ఐదు సీట్లు గెలుచుకుంటామని పార్టీలో న్యాయం జరుగుతుంది అండగా ఉంటామని సీఎం కేసీఆర్ హామీ మేరకు పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ను మూడో సారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా గ్రంధాల సంస్థ డైరెక్టర్ శ్రీ మోరే భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ షేక్ అన్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూసఫ్, చందు నాయక్, మోరేరమేష్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో ఏ.పీ దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం భ్రమరాంబ అతిథి గృహం వద్ద శ్రీశైల దేవస్థానం ఈ.వో లవన్న బొకేతో ఆయనకు ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా మంత్రి కుటుంబ సభ్యులు దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట కార్య నిర్వహణ అధికారి వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

# పర్మిట్ లేని వాహన నడిపితే సీజ్

## - జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలో పర్మిట్ లేని వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ అన్నారు బుధవారం జగిత్యాల్ సారంగాపూర్ రహదారి పైన వాహనాలు తనిఖీలు నిర్వహించారు. పర్మిట్ లేని ఒక స్కూల్ వ్యాన్ తో పాటుగా, వాహన పత్రాలు సరిగ్గా లేని మూడు ఆటో రిక్షాలను సీజ్ చేశారు. ఈ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వారాహి యాత్రకు బ్రేక్.?

**- వచ్చే రెండు నెలలు షూటింగ్‌లో పవన్ బిజీ - కీలక సమయంలో ఆఫ్‌లైన్‌లోకి వెళ్తున్నారా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ వారాహి యాత్ర విశాఖ టౌన్ లో ముగిసింది. దాదాపుగా పది రోజుల పాటు యాత్ర చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కానీ తర్వాత ఏమిటన్నదానిపై స్పష్టత లేదు. వారాహియాత్ర జోరుగా సాగించడానికి కారణం ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఉద్దేశమే. కానీ ఏపీ ప్రభుత్వం ముందస్తుకు వెళ్లే ఆలోచన చేయకపోవడంతో పవన్ ఇప్పుడు పూర్తి చేయాల్సిన సినిమాలపై దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది. ఆయన సినిమా షూటింగ్‌లు చాలా వరకూ పెండింగ్ లో ఉన్నాయి. వాటికి డేట్లు సర్దుబాటు చేస్తున్నారు. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ వచ్చే మూడు నెలల పాటు కొంత కాలం షూటింగ్‌లకు కాల్ షీట్లు కేటాయించారు. ఈ కారణంగా వారాహి యాత్రకు కొంత గ్యాప్ రానుంది.

### వరుసగా రెండు, మూడు నెలల పాటు సగం రోజులు షూటింగ్‌లకే

ఈ నెలతోపాటు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరుసగా సగం రోజుల పాటు షూటింగ్‌లకే సమయం కేటాయించాలని పవన్ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. పవన్ కల్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ, హరిహర వీరమల్లు షూటింగ్‌లో ఉన్నాయి. ఉస్తాద్ కి ఓజీకి పెద్ద ఎత్తున కాల్ షీట్లు కేటాయించాల్సి ఉంది. ఆ సినిమాల షూటింగ్ కూడా ఇంకా చాలా కాలం చేయాల్సి ఉంది. అందుకే నెలలో సగం రోజుల పాటు అక్టోబర్ లో ఇరవై రోజుల పాటు కేటాయించాలని నిర్ణయించుకున్నారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంగా మూడు నెలల్లో వారాహియాత్ర జరగకపోవచ్చునని జరిగినా అతి కొద్ది రోజులు మాత్రమే జరుగుతుందని చెబుతున్నారు. ఎన్నికలు వచ్చే మార్చి తర్వాత ఉంటాయి. ఈ లోపు నిర్మాణంలో ఉన్న సినిమాలను పూర్తి చేస్తే ఓ భారం దిగిపోతుందని భావిస్తున్నారు.

### పార్టీ కార్యక్రమాల్లో ఊపు తగ్గకుండా జాగ్రత్తలు

ఉస్తాద్ ఎన్నికలకు ముందు రిలీజ్ చేసే అవకాశం ఉంది. అయితే జనసేన పార్టీ కార్యక్రమాలు ఎక్కడా తగ్గకుండా చూసుకోవాలని భావిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు ఎప్పుడూ హైలెట్ అయ్యేలా ఏదో ఓ కార్యక్రమం చేపట్టాలని భావిస్తున్నారు. అదే సమయంలో పొత్తులు, అభ్యర్థుల అంశంపై పార్టీ ముఖ్య నేతలతో పవన్ ఎప్పటికప్పుడు చర్చలు జరిపే అవకాశం ఉంది.

ఎన్నికల ఏడాదిలో పూర్తిగా పవన్ రాజకీయాలకే సమయం కేటాయించి ఉంటే మరింత సీరియస్ నెస్ ఉండేదని జనసైనికులు భావిస్తున్నారు. ముందస్తుగా ప్రణాళిక లేకపోవడం వల్ల ఎన్నికల సమయంలోనూ షూటింగ్‌లకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. అయితే పార్టీ నడపడానికే పవన్ సినిమాలు చేస్తున్నారని రెండు పడవలపై కాళ్లు పెట్టినా సమన్వయం చేసుకుంటారని జనసైనికులు ధీమాతో ఉన్నారు.

### చివరి ఏడాదిలో షూటింగ్‌లు లేకుండా చూసుకోవాల్సిందన్న అభిప్రాయం

పార్టీ నడపడానికే సినిమాలు చేస్తున్నానని పవన్ చెబుతూంటారు. ఓ వైపు అన్ని పార్టీల నేతలు ప్రజల్లోనే ఉంటున్నారు.

న్నికల ఏడాదిలో అయినా ప్రజల మధ్య ఉండేలా పవన్ ప్లాన్ చేసుకోకపోవడం మైనస్ అవుతుందన్న ఆందోళన జనసైనికుల్లో ఉంది. వారాహియాత్రతో పవన్ కల్యాణ్ పార్టీకి కాస్త ఊపు తీసుకు వచ్చారు. ఆయ రెండు పడవలపై సమాంతరంగా పయనిస్తూండటం ఎన్నికల సమయంలోనూ షూటింగ్‌లు పెట్టుకోవడం కాస్త ఇబ్బందికరమే. అన్ని పార్టీలు పూర్తి స్థాయిలో జనాల్లోనే ఉంటున్నాయి.

## మైనంపల్లి సస్పెండుకు బీఆర్ఎస్ రెడీ.?

**- మెదక్ తెచ్చిన కయ్యం - మైనంపల్లి పై బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల**
**- సోషల్ మీడియా దాడులు**
**- మైనంపల్లి కి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుల వీడియోలు**
**- గుండా, రౌడీ, కబ్జాకోర్, హ్యూమనేజర్ అంటూ తిరుగుబాటు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కొందరు బీఆర్ఎస్ నేతల తీరు ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. టికెట్ దక్కని వారు ఒకలా నిరసన తెలుపుతుంటే టికెట్ దక్కిన నేతలు కూడా తమ చేతలు, మాటలతో పార్టీకి కొరకరాని కొయ్యలా తయారవుతున్నారు. ఇందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావే ఉదాహరణ. అసెంబ్లీ టికెట్ మళ్లీ దక్కినా కెసిఆర్ కుటుంబం పై మంత్రి హరీశ్‌రావుపై ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందిగా మారాయి. దీంతో ఆయన స్థానంలో మరొకరికి అవకాశం బీఆర్ఎస్ భావిస్తోంది. అదే సమయంలో మైనంపల్లిని పార్టీ నుంచి పంపించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ప్రత్యామ్నాయ అభ్యర్థి ఎంపిక తర్వాత నిర్ణయం ప్రకటించనున్నట్టు సమాచారం.

### కొడుకు టిక్కెట్ కోసం కయ్యం..

మల్కాజిగిరి సీటు తనకు కేటాయించడంతోపాటు మెదక్ నుంచి తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని, లేకుంటే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తామని హన్మంతరావు సోమవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతోపాటు పార్టీలో, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రి హరీశ్‌రావుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం సీఎం కేసీఆర్ అభ్యర్థుల జాబితా ప్రకటించడానికి కొద్ది సమయానికి ముందు ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తీరా అభ్యర్థుల జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా ఆయన పేరు ఉండటంతో ఇదే విషయాన్ని విలేకరులు సీఎం వద్ద ప్రస్తావించారు. 'టికెట్ కేటాయించాం. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలా.? లేదా అనేది ఆయన ఇష్టం' అని సీఎం తేలికగా వ్యాఖ్యానించారు. అనంతరం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తదితరులు మైనంపల్లి వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు.

### స్పష్టత ఇచ్చినా పట్టుపట్టడంతో..

గత కొంతకాలంగా మెదక్ అసెంబ్లీ స్థానంలో మైనంపల్లి కుమారుడు రోహిత్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. రోహిత్‌కే మెదక్ టికెట్ ఇవ్వాలంటూ ఆయన అనుచరులు ఆందోళనలు కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మెదక్ నుంచి పద్మా దేవేందర్‌రెడ్డే మళ్లీ పోటీ చేస్తారని పార్టీ స్పష్టత ఇచ్చింది. స్పష్టత ఇచ్చిన తర్వాత కూడా మైనంపల్లి రెండు స్థానాల నుంచి పోటీ చేస్తామని ఆయనే పేర్కొనడం, మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని సీరియస్‌గా పరిగణించిన పార్టీ అధిష్ఠానం మల్కాజిగిరి నుంచి కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

### పరిశీలనలో రెండు పేర్లు..

మల్కాజ్‌గిరి నుంచి మైనంపల్లి స్థానంలో పోటీ చేసే అభ్యర్థి కోసం బీఆర్ఎస్ వేట మొదలు పెట్టింది. మర్రి రాజశేఖర్‌రెడ్డి, శంబీపూర్ రాజు పేర్లతోపాటు మరో పేరును కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా ఎవరిని నిర్ణయిస్తే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయో అంచనాకు వచ్చిన తర్వాత నిర్ణయం వెల్లడించనున్నట్టు తెలిసింది.

### కాంగ్రెస్ నేతలతో 'మైనంపల్లి' మంతనాలు

మరోవైపు మైనంపల్లి హన్మంతరావుతో కాంగ్రెస్ నాయకులు మంతనాలు జరుపుతున్నట్టు తెలిసింది. కాంగ్రెస్‌లో ఇప్పటికే ఉన్నవారికి, సీనియర్ నాయకులకు కూడా కుటుంబంలో రెండు టిక్కెట్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అధిష్ఠానం అసలు ఆసక్తి చూపడం లేదు. గత ఎన్నికల్లో అనివార్య పరిస్థితుల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులకు మాత్రమే అవకాశం కల్పించారు. కాంగ్రెస్ లో కూడా మైనంపల్లికి చోటు కష్టమే ఈ నేపథ్యంలో మైనంపల్లి పయనం ఎటువైపో అనేది చర్చనీయాంశంగా మారింది.

## బోయిన్పల్లి మార్కెట్ అభివృద్ధి కోసం నేను సిద్ధమే ఎస్డీఆర్

**- గతాన్ని తిరగరాద్దాం,యువతకు ప్రాధాన్యతిద్దాం ఎస్డీఆర్.**
**- సోమతో చిరుగాలి ప్రయాణం.బోయిన్పల్లి మార్కెట్ కీర్తి, ప్రతి**
**- ష్టలకు ఎలాంటి భంగం కల్గనీవం.కుల, మతాలకు అతీతంగా మార్కెట్ అభివృద్ధి .**
**- వర్గ పోరు వద్దు మార్కెట్ అభివృద్ధి ముద్దు. రథసారథి గౌరవఅధ్యక్షుడు సోమదేవంధర్ రెడ్డి.**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) బోయిన్పల్లి మార్కెట్లో హీటెక్కిస్తున్న అసోసియేషన్ ఎన్నికలు.గతంలో తన తండ్రి సోమ గోవింద్ రెడ్డి కొన్నేళ్లుగా మోండా మార్కెట్లో ట్రైడర్స్ కి అలాగే రైతులకు ఉపయోగపడేపలు అంశాలపై పోరాటం చేయడమే కాకుండా, వాటిని అమలు చేసిన ఘనుడు సోమ గోవింద్ రెడ్డి.అదిగా అప్పట్లో కొంతమంది పెద్దలు సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ వెజిటబుల్ కమీ షన్ ఏజెంట్ల అసోసియేషన్ 1978. అప్పటి నుంచి అమలు లోకి పలు అంశాలు తెరమీదకు వచ్చాయి .ఎంతటి సమస్యలు ఉత్పన్నం అయిన ఇట్టే పరిష్కరించే వాళ్ళు అప్పటి అసోసియేషన్ పెద్దలు.అందుకే నేను కూడా గడిచిన మూడు దశాబ్దాలుగా అసోసియేషన్ లో కొనసాగుతూ, ఉన్నతమైన హోదాలో ఉండి పలు సేవలు అందించానన్న విషయాన్ని గుర్తు చేశారు సోమ.ప్రస్తుతం సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ లో చీలికలు రాకుండానా వంతు బాధ్యతగా నేనురేపు జరగబోయే ఎన్నికల్లో పోటీ లో పాల్గోన కుండా స్వచ్ఛందంగా అసోసియేషన్ కిసేవలు అందజేస్తానని ఆయనసభ్యుల ముందు వివరించారు.అలాగే రేపు జరగబోయే ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఓడినా మన కుటుంబ సభ్యులేఅంతే గానీ, మరోలా వ్యవహరించద్దోని సోమ దేవేందర్ రెడ్డివిజ్ఞప్తి చేశారు.ఏదేమైనా ఈఅసోసియేషన్ కి ఓ మంచి గుర్తింపు ఉంది కాబట్టి అభ్యర్థులు కూడా ఎటు వంటి ఇబ్బందులు సృష్టించద్దు.దేశంలోనేఅతి పెద్ద మార్కెట్ బోయిన్పల్లి మార్కెట్.సాక్షత్తూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకీ బాత్ లో బోయిన్పల్లి మార్కెట్ గొప్పతనాన్ని వివరించిన విషయం మర్చిపోవద్దన్నారు.మరోవిషయం ఏమిటంటే జరగబోయే ఎన్నికల్లో కుల, మత, వర్గ పోరులను తెరమీదకు తీసుకురావడం సరైన సాంప్రదాయం కాదన్నారు సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ తాజా మాజీ అధ్యక్షుడు సోమదేవంధర్ రెడ్డి.అలాగే ఈఎన్నికల్లో పోటీ చేసేందుకు బోయిన్పల్లి మార్కెట్ లైసెన్స్ ఓల్డర్ అయ్యి ఉంటే చాలు.మరో విషయం ఏమిటంటే తనపీరిడ్ లో చేసిన అభివృద్ధి కొంత మేరకు న్యాయం,కొంతఅసంతృప్తి ఉండడం సహజమేకానీ అభివృద్ధి అంటే నోటితో నిలదీయడం, చెప్పడంసులువు, ఆచరణలోకి వచ్చేసరికి సమయం గడిచిపోతుంది. ఉదాహరణకు బోయిన్పల్లి మార్కెట్లో ఏ సమస్యను తట్టినా వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, సంబంధిత శాఖ మంత్రి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తే గాని మన బాధలు తీరవు, గతంలో అసోసియేషన్ భవనం అనుకున్నాం,అది ప్రభుత్వంతో కూడుకున్న వ్యవహారం, ఉన్న మార్కెట్ స్థలం సరిపోకపోతేపక్కనున్న ఎలా.ఐ.సి కి చెందిన స్థలం కేటాయించాలనిపలుమార్లు సంబంధించిన మార్కెటింగ్ డైరెక్టర్ కి, మంత్రి వర్యులకు లేఖలు అందజేసినఅడుగు ముందుకు పడకపాయే "తప్పు సోమ దేవేందర్ రెడ్డి దా"ప్రస్తుతం మార్కెట్లో ట్రాఫిక్ జామ్ సమస్య కమీషన్ ఏజెంట్లను పట్టి పీడిస్తున్న తరుణంలో కూడా సంబంధిత యార్డు సెక్రటరీ, పాలకమండలి కి పలు సందర్భాల్లో నోటితో వెల్లడించాం,లేఖ ద్వారా అంద జేశాం అప్పుడు ఎవరిది తప్పుఅంటూ నిలదీశారు సోమ.ఏదేమైనా మంచి వాతావరణం లోఎన్నికలు పూర్తి చేసుకోవాలి, అంతే గానీ వ్యక్తిగత విషయాలతో ఒకరి పై మరొకరు ఆరోపణలు చేసుకోవడం మనసంస్కృతి సాంప్రదాయం కాదన్నారు సోమ దేవేందర్ రెడ్డి.చివరిగా ఎప్పుడూ ఎన్నికలుపెడుదాం అనుకున్న "ఆగస్టుమాసంలో" రావడం అందరినీకలతకు గురి చేస్తుంది.గతంలోకూడా 2014/08/23 న ఎన్నికల తేదీని ఖరారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

## ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది కావాలి

**- ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు**
**- ఏరియా సేల్స్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి**

**కౌతాళం** మండలంలో ప్రతి విద్యార్థి దశ ఉజ్వల భవిష్యత్తుకు పునాది కావాలని బాగ చదివి పాఠశాలల కు, తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని బాయోస్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కన్నారు. బుధ వారం జిల్లా ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు తమా కంపెనీ తరుపున గౌరవ వేతనం అందించారు. పాఠశాలలో పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 చొప్పున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మాన్యువెల్ చేతుల మీదుగా పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ కంపెనీక వచ్చిన లాభాలలో కొంతభాగాన్ని అభివృద్ధికి వినియోగించాలనే తమ రైతు కుటుంబాల తలంపుతో గ్రామాలలో విధ్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్. తిరుమల ఎంటర్ ప్రైజెస్ అధిపతి - దిశేష్ రెడ్డి. కంపెనీ సేల్స్ ఆఫీసర్ . రఘు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సుధాకర్, కళ్యాణ్ కుమార్. భీమ రెడ్డి మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## కాయం జగనన్న లేఅవుట్ నందు ఈ నెల 30న సామూహిక గృహ ప్రవేశాలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి



**తిరుపతి** ఈనెల 30న రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి సామూహిక గృహప్రవేశాలను చేపట్టనున్న నేపథ్యంలో జిల్లాలోని వడమాలపేట మండలం పరిధిలోని కాయం లేఔట్ నందు సామూహిక గృహప్రవేశాలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం జిల్లాలోని వడమల పేట మండలం పరిధిలోని కాయం జగనన్న లేఅవుట్ ను హౌసింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ తదితర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీన జిల్లాలోని కాయం జగనన్న లేఅవుట్ నందు వివిధ దశలలో ఉన్న గృహాలను పూర్తి స్థాయిలో గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని తెలిపారు.

లేఅవుట్ లో అన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు, మ్యాజిక్ సోక్ పిట్ ల ఏర్పాటు, కాలనీ అంతర్గత రోడ్లు, నీటి వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, కాలనీ ముఖ ద్వారం వద్ద ఆర్చి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా జాప్యం లేకుండా సత్వరం పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. ఇళ్లకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వరరావు, డిఈఈ చంద్ర శేఖర్ బాబు, తాసిల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీవో భానుమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ పంచాయత్ రాజ్ ఏ ఈ లు రామ్మోహన్ లక్ష్మీనారాయణ రావు, డిజిటల్ అసిస్టెంట్ లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనరాహిత్యంతో కాంగ్రెస్ నేతలు ఆరోపణలు



**యాదగిరి గుట్ట :** ఎన్నికలకు మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ ఖరారు చేసిన నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ అధికారంలోకి రావాలని స్వామివారిని కోరానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని.. దీనికోసం అందరి సహకారం తీసుకుంటానని తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండమైన ప్రగతి సాధించిందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వమే అనుసరించే విధంగా రాష్ట్ర పథకాలు ఉన్నాయని ఆయన కొనియాడారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాలు దేశంలో ఎక్కడా లేవని ఆయన అభిప్రాయపడ్డారు. దేశానికే ఆదర్శంగా కల్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్తు అమలవుతున్నాయని తెలిపారు. 44 లక్షల మందికి రూ.2,116 చొప్పున ఆసరా పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ఒక్కటే అని ఆయన పేర్కొన్నారు. ఈస్థాయిలో పింఛన్లు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో కాంగ్రెస్, బీజేపీలు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. అవగాహనరాహిత్యంతో కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయులు - చిరస్మరణీయులు



**తిరుపతి** నిరుపేద కుటుంబంలో పుట్టిన సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు బ్రిటిష్ పాలకుల నిరంకుశ ధోరణికి ఎదురొడ్డి మద్రాసులో సైమన్ కమిషన్ కి వ్యతిరేకంగా తన వాక్కు వినిపించి వెరవక ఛాతీ చూపిన ధీ ర్ దా త్త డ ం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని, టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అని ఆదర్శప్రాయుడు అని, ఆయనను స్మరించుకోవడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణా రెడ్డి అన్నారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న జన్మించారని, తన పదకొండోయేట తండ్రి మరణించారని అనంతరం వారి తల్లి తన పిల్లలతో ఒంగోలుకు వెళ్లి అక్కడే పని చేసుకుంటూ పిల్లలను పోషించారని, చిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసి, చదువు కొనసాగించి న్యాయవాదిగా ఎదిగి, స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ మరణించటంతో ఉద్యమ ఫలితంగా 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు నియమితులు అయ్యారని , తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నది పై బ్యారేజి నిర్మాణంలో తనవంతు కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇన్చార్జి అధికారి, భాస్కర్ రెడ్డి ఉప కార్మిక కమిషనర్ బాలు నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కారుకు వేముల వీరేశం గుడ్ బై

**నల్గోండ** నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రాజీనామా చేసారు. వీరేశం మాట్లాడుతూ ఇవాల్టి నుంచి బీఆర్ఎస్ తో నాకు ఉన్న బంధం తెగిపోయింది. నా రాజీనామా లేఖను అనుచరులు, నియోజకవర్గ ప్రజల ముందు ఉంచుతున్నా. నియోజకవర్గంలో జరుగుతున్న దారుణాలపై బహిరంగ చర్చకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమా. ఎమ్మెల్సీ ఇస్తామని పేపర్లో రాయించారు. వారం రోజుల్లో ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటానని అన్నారు.

## బీజేపీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు వుంటుంది

**విశాఖపట్నం** విశాఖలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారులు సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి హాజరయ్యారు.పార్టీకి పదాధికారులు అంకిత భావంతో పనిచేయాలని,ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని,అగ్ర నాయకులు ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు ఇస్తారని,ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చెయ్యాలని అన్నారు.రాష్ట్రంలో ఆందోళన కారంగా ప్రభుత్వం పని చేస్తుందని,అప్పుల బాధతో రాష్ట్ర ప్రభుత్వం కృంగిపోతుందని అన్నారు.వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాలనలో ఏడు లక్షల నలభై నాలుగు వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని,ఎప్పుడు మీడియాకి దూరంగా ఉన్న ఆర్థిక మంత్రి బుగ్గన ఈరోజు మీడియా ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన అవసరం వచ్చిందని అన్నారు.ప్రభుత్వం ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేసిన పరిస్థితి వైసీపీ ప్రభుత్వం చేసింద ని, గ్రామపంచాయతీలు నిధులను దారి తప్పించారని,చిన్న చిన్న కాంట్రాక్టర్లుకు చెల్లించవలసిన బకాయిలు ఇవ్వలేదని అన్నారు.

# ఎన్నికల్లో ప్రజలు ఆగమాగం కావద్దు

మెదక్ (ప్రశ్న న్యూస్) సర్కార్‌ను నడిపించడమంటే సంసారం చేసినట్టే ఉంటుందని అని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి దీవించాలని కోరారు. మెదక్‌లో ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని రెట్టింపు మెజార్టీతో గెలిపించాలన్నారు. మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని కేసీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ రైతులు బీఆర్ఎస్ పార్టీని గెలిపించినట్టే మహారాష్ట్రలో కూడా బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని అక్కడి అన్నదాతలు చెప్తున్నట్టు కేసీఆర్ తెలిపారు. తెలంగాణ రైతులకు అందుతున్న అన్ని సౌకర్యాలను తమకు కూడా కావాలని కోరుకుటున్నారు. తాను పోయిన ప్రతి సారీ బ్రహ్మరథం పడుతున్నారని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇక్కడ 24 గంటలు అవసరం లేదు 3 గంటల కరెంట్ చాలంటున్నారని కేసీఆర్ దుయ్యబట్టారు. ఇక బీజేపీ లీడర్లు మోటర్లకు మీటర్లు పెట్టాలంటోందని విమర్శించారు. మోసకారుల మాటలు నమ్మితే గోసపడుతామని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కేసీఆర్ సూచించారు. ఈరోజు కాంగ్రెస్ లీడర్లు ఆపద మొక్కులు మొక్కుతున్నారని సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు 200 పింఛన్ ఇచ్చినోళ్లు ఇప్పుడు 4 వేలు ఇస్తమంటే నమ్మొచ్చా అని ప్రశ్నించారు. ఒక క్రమ పద్ధతిలో పింఛన్లు పెంచుకుంటూ పోతున్నామని వివరించారు. అక్టోబర్ 16న వరంగల్‌లో మహాసభ ఉందని అక్కడ చాలా ప్రకటించుకుందామని కేసీఆర్ పేర్కొన్నారు. మొదట్లో కల్యాణలక్ష్మి పథకం కింద కేవలం 51 వేలు ఇచ్చుకున్నామని.. ఆ తర్వాత లక్షా 16 వేలకు పెంచుకున్నామని అలాగే పింఛన్లు కూడా వెయ్యి నుంచి 2 వేలకు పెంచుకున్నామని కేసీఆర్ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో రైతుల ముఖాలు ఇప్పుడిప్పుడే తెల్లబడుతున్నాయని గ్రామాలు పచ్చబడుతున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. గ్రామాల్లో మంచి మంచి ఇండ్లు కట్టుకుంటున్నారని వాటి ముందు కార్లు కూడా కనిపిస్తున్నాయని తెలిపారు. వచ్చే ఆరేళ్లలో రైతులు మరింత బ్రహ్మాండంగా తయారవుతారని ఆకాంక్షించారు. వరి ధాన్యం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగామని జపాన్ టెక్నాలజీతో అధునాతన రైస్‌మిల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. దేశానికే తలమానికంగా ఉన్న తెలంగాణకు ఎక్కడికివెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారని వివరించిన కేసీఆర్.. ఈ స్థితిని కాపాడుకోవాలని సూచించారు. ఎన్నికలు వస్తే ప్రజలు ఆగమాగం కావొద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు మెదక్ భారీ బహిరంగ సభలో అన్నారు. ఎలక్షన్లు వచ్చిన సమయంలో ప్రజలు తమ ధీరత్వాన్ని ప్రదర్శించాలని సూచించారు. నిజమేది, అబద్ధమేది, వాస్తవమేది, అవాస్తవమేదని అంచనా వేసుకొని.. ఓట్లు వేయాలని అన్నారు. ఎవరు ఏం మాట్లాడుతున్నారనేది తెలుసుకోవాలన్నారు. నిజమైన ప్రజా సేవకులను గుర్తించి వారికి గెలిపించుకుంటే.. బ్రహ్మాండమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అలాగే రైతన్నలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఓవైపు బీజేపీ మోటార్లకు మీటర్లు పెట్టాలని చెబుతుందని, మరోవైపు కాంగ్రెస్ 3 గంటల కరెంటు చాలు అంటుందని సీఎం కేసీఆర్ అన్నారు. అలాగే ఘనపురం ఆయకట్టు గతంలో ఎప్పుడూ నీళు రాలేదని కేసీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క ఛాన్స్ ఇవ్వండని అడుగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ అధికారంలో ఉన్నా ఘనపురంకు నీళ్లు కావాలంటే మెదక్ లో ఆర్డీఓ ఆఫీసు వద్ద ధర్నా చేయాలని సూచించారు. ప్రతీ సంవత్సరం ధర్నా చేస్తే తప్ప నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ వివరించారు. ఘనపురం కాల్వలో తమ్మ చెట్లు మెలిచాయన్నారు. కానీ తాను సీఎం అయ్యాకా పద్మా దేవేందర్ రెడ్డి సర్వే చేసి, ఘనపురం ఎత్తు పెంచుకున్నామని స్పష్టం చేశారు. 30 నుంచి 40 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత కాంగ్రెస్ నాయకులు సింగూరు ప్రాజెక్టుకు హైదరాబాద్ కు దత్తత ఇచ్చి ఇక్కడ మన పొలాలు ఎండబెట్టారని గుర్తు చేశారు. కానీ ఈరోజు సింగూరును మెదక్ కే డెడికేట్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని.. దీనివల్లే జోగిపేట ప్రాంతంలో నీళ్లు పారుతున్నాయన్నారు. ఘనపురం ఆయకట్టు కింద ఒక గుంట ఎండిపోకుండా పంటలు పండించుకుంటున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ రాకముందు అన్నదాతలు అంతా హైదరాబాద్ వచ్చి ఆటోలు నడుపుకునే స్థాయికి దిగజారిపోయారని అన్నారు. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం నీళ్లు రప్పించుకొని రైతుల సమస్యలు పరిష్కరించుకున్నామని వివరించారు. రైతుబంధు, రైతుబీమా అమలు చేస్తూ అన్నదాతల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. అలాగే 24 గంటల పాటు ఉచిత కరెంట్ ఇస్తూ అన్నదాతలకు అధిక దిగుబడి వచ్చేలా చేస్తున్నామని అన్నారు. మెదక్ లో పారే హల్దీ వాగు, మంజీరా వాగులపై దాదాపు 30 నుంచి 40 చెక్ డ్యాంలు కట్టుకొని ఆ నదులు 365 రోజులు సజీవంగా ఉండేలా చేసుకుంటున్నామన్నారు. కాళేశ్వరంలో భాగంగా మల్లన్న సాగర్ ద్వారా అక్కడి నుంచి అవసరం ఉన్నప్పుడల్లా వాగుల్లో నీళ్లు విడుదల చేస్తున్నామని తెలిపారు. చెక్ డ్యాంలు మత్తళ్లు దుంకుతున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ కేసులో తీర్పిచ్చిన జడ్జి సస్పెండ్

రాకుండా అధికారులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ తెర వెనుక వ్యవహారం నడిపారని పలువురు ఆరోపించారు. పాత డాక్యుమెంట్ స్థానంలో కొత్తది అప్‌లోడ్ చేశారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్ర రాజు హైదరాబాద్ నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన జయ కుమార్ ధర్మాసనం మంత్రితో పాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న అధికారులకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశాలు కూడా ఇచ్చింది. కాగా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది ధర్మాసనం. దీంతో ఎట్టకేలకు మహబూబ్‌నగర్ రెండో టౌన్ స్టేషన్‌లో శ్రీనివాస్ గౌడ్‌తో పాటు 10 మంది అధికారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో నాటి ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్, నాటి స్టేట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ శశాంక్ గోయల్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రాస్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు కూడా ఉన్నారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల కోర్టు తీర్పును సవాలు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎక్కడైతే తప్పు జరిగిందో, ఎవరైతే తప్పు చేశారో వారిని మాత్రమే నిందితులుగా చూడాలి తప్ప ఆ సమయంలో ఉన్న అన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిందితులుగా పేర్కొనడం సరికాదని కోర్టుకు సీఈసీ విజ్ఞప్తి చేసింది. వారి వాదనతో ఏకీభవించిన సుప్రీం కోర్టు రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై కేసులు పెట్టాలని ఎలా ఆదేశిస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ జయకుమార్ ఇచ్చిన ఆదేశాలను నిలిపివేసిన సుప్రీం కోర్టు.. ఆయన్ను సస్పెండ్ చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# ముదిరాజులు అరెస్ట్

**సంగారెడ్డి** బీఆర్ఎస్ పార్టీ నీలంమధు ముదిరాజ్ కి పఠాన్ చేరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించలేదని ముదిరాజులు బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా జిన్నారంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను తగలపెట్టారు. సీఎం కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. అందోళనకారులును జిన్నారం పోలీసులు అరెస్ట్ చేసారు. సీఎం కేసిఆర్ మెదక్ పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలో నీలం మధుకి మద్దతు తెలుపుతున్న ముదిరాజులను ముందస్తుగా అరెస్టులు చేసారు.

## బాలింత మృతి..ఆసుపత్రిపై బంధువుల దాడి

**నాగర్ కర్నూలు** నాగర్ కర్నూల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం వచ్చిన అచ్చంపేట మండలం దర్శన్ గడ్డ తండా కు చెందిన రోజా అనే మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.

ఈ నెల 15 వ తేదిన డాక్టర్ కృష్ణ సిజేరియన్ ఆపరేషన్ చేశారు. బాబు జన్మించారు. కుట్లు వేసే సమయంలో కడుపులో కాటన్ పెట్టి కుట్లు వేయడంతో మంగళవారం ఆమెకు తీవ్ర రక్తస్రావం కావడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స చేస్తున్న రక్త స్రావం ఎంతకు ఆగకపోవడంతో ఆమె పరిస్థితి విషమించింది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆగ్రహం చెందిన రోజా కుటుంబ సభ్యులు, బంధువులు అచ్చంపేట పట్టణంలో డాక్టర్ కృష్ణ నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రి పై దాడి చేసి అద్దాలను ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. మహిళా మృతికి కారణమైన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అంబెడ్కర్ కూడలిలో ఆందోళన చేపట్టారు. వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

## ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసాం

**గూడూరు** దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి లక్షలాది మందికి ఉచితంగా సర్టిఫికెట్లు వైసీపీ ప్రభుత్వం అందించడం జరిగిందని వైసిపి పాలన మెచ్చి మొన్న జరిగిన పంచాయతీ వార్డు మెంబర్లు సర్పంచ్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులనే ప్రజలకు గెలిపించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు

గూడూరు పట్టణంలోని సొసైటీ లో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో హామీలన్నీ 99% ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారని మరికొన్ని ప్రత్యేక పథకాలు కూడా అందిస్తున్నారని గుర్తు చేశారు జగనన్న సురక్ష ద్వారా లక్షలాది మందికి ఉచితంగా సర్టిఫికెట్లు అందివ్వడం జరిగిందని తెలిపారు వైసిపి పాలనకు మెచ్చి మొన్న జరిగినటువంటి వార్డు మెంబర్లు సర్పంచ్ ఎన్నికల్లో కూడా ప్రజలు వైసీపీకే పట్టం కట్టారని అన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసం చేశారు కాబట్టి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఇప్పుడు ఏవేవో చేస్తామని చెప్తే ప్రజలు ఎవరూ నమ్మరని ప్రజలు వాస్తవాలు గ్రహించాలని సూచించారు

## బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో మళ్ళీ మార్పులు చేర్పులు

ఆఖర్లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు అర్థమేంటీ.? అన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ భవన్ లో సోమవారం నాడు కేసీఆర్ 115 మంది అభ్యర్థులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించగా టికెట్లు వచ్చిన అభ్యర్థులంతా సంబరాలు చేసుకొని మిఠాయిలు పంచుకున్నారు. ప్రగతి భవన్ వెళ్లి కేసీఆర్ కు పుష్పగుచ్చాలు ఇచ్చొస్తున్నారు. పెద్దాయన నమ్మకంతో టికెట్ ఇచ్చారు, ఎలాగైనా గెలిచి రావాలని ఇప్పటి నుంచే కసరత్తులు మొదలెడుతున్నారు. ప్రజల్లోకి దూసుకు పోవడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా అన్ని ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా సోమవారం నాటి పత్రికా సమావేశం ఆఖరిలో ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు కేసీఆర్ ఇచ్చిన సమాధానంతో టికెట్ వచ్చిన అభ్యర్థుల గుండెల్లో మరోసారి రాయిపడ్డట్టైంది హుజూరాబాద్ నియోజక వర్గంలో పాడి కౌశిక్ రెడ్డిపై తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఆయనకు టికెట్ ఇస్తే బీఆర్ఎస్ ను ఓడిస్తామని అక్కడ అంటున్నారు. దానికి మీ సమాధానమేంటని అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు చూద్దాం ఇప్పుడే కదా! టికెట్లు ప్రకటించినం, చూద్దామంటు కేసీఅర్ సమాధాన మిచ్చారు. దీంట్లో టికెట్ వచ్చినవాళ్ల గుండెల్లో గుబులు మొదలైంది.

### అలాంటి వారికి టికెట్ కట్

గెలుపు గుర్రాలకే టికెట్లు. ఓ పార్టీ అధినేతగా కేసీఆర్ నమ్మే రాజకీయ నీతి ఇదే. దీంట్లో భేషజాలు ఏముండవు. గెలుపు గుర్రాల వేటలో తన, మన భేదం ఏముండదు అని గతంలో కేసీఆర్ చాలాసార్లే చెప్పారు. అలాగే సోమవారం ప్రకటించిన 115 మందిలో ప్రజాధరణ పొందక పోయినా, ప్రచారంలో ఏమాత్రం వెనకబడ్డా, ఎక్కడ ఎలాంటి తేడా కొట్టినను వారి టికెట్ కట్ చేసే అవకాశము లేకపోలేదు. వాస్తవానికి 8 మందినే కాదు, దాదాపు 20 మంది సిట్టింగులను మార్చాలి. కానీ ఒకేసారి పదుల సంఖ్యలో సిట్టింగులను మారిస్తే ప్రభుత్వం మీద ప్రజలకు అపనమ్మకం ఏర్పడుతుంది. అంతమంది సిట్టింగులను మార్చడంతో ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని స్వయంగా కేసీఆరే ఒప్పుకున్నట్టు అవుతుందని, దాన్ని ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రంగా మార్చుకునే అవకాశము లేకపోలేదని, అది ఎన్నికల నాటికి ప్రభావం చూపించే అవకాశముంటుంది. కాబట్టి తీవ్రస్థాయిలో వ్యతిరేకత, వర్గపోరు ఉన్న ఏడెనిమిది స్థానాల్లో మాత్రమే సిట్టింగులను మార్చారు. మరో10 నుంచి15 స్థానాల్లో సిట్టింగులను మార్చాల్సిన అవసరం ఉన్నా మార్చలేదు. మళ్లీ వారికే టికెట్లు ఇచ్చారు. కానీ ఈ మూడు నెలల్లో ఏమైనా జరగొచ్చు. బండ్లు ఓడలు కావొచ్చు. ఓడలు బండ్లు కావొచ్చు. ఒళ్లు దగ్గర పెట్టుకుని ఇప్పటికైనా పని చేశారా సరే. లేదంటే బీఫాం ఇచ్చే నాటికి ఆ పది, పదిహేను అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులు మారినను ఆశ్చర్య పోనక్కర లేదని టికెట్లు రాని చాలా మంది అశావాహుల అనుచరుల చెబుతున్నారు టికెట్ వచ్చినంత మాత్రాన ఎమ్మెల్యేగా గెలిచినట్టు కాదు. ఈ మూడు నెలల్లో ఏమైనా జరగొచ్చంటు సోషల్ మీడియాలో వార్తలు అభ్యర్థులను భయపెడుతున్నాయి.

### అక్రమార్కుల్లో గుబులు

కేసీఆర్ ప్రగతిభవన్ లో ఉన్నను ఆయన నిఘా మాత్రం రాష్ట్రమంతా చుట్టేస్తునే ఉంటుందని ఆయన రాజకీయాన్ని దగ్గరుంచి చూసినోళ్లు చెప్పుచున్నారు. క్లీన్ ఇమేజ్, ప్రజాసేవే పరమావదిగా, ప్రజల్లో ఉంటున్న ఎమ్మెల్యేలకు వచ్చిన ఆపదేమి లేదని, కానీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డంగా దోచుకుని, అందినకాడికి దాచుకున్న అక్రమార్కులకు ఈ మూడు నెలలు చాలా కీలకం. వారికిదో శీల పరీక్షగా మారనుంది. సరాసరిగా ఐదారు మండలాలుండే అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు దగ్గరవ్వడానికి ఏ నాయకుడి కైనా మూడు నెలలు సమయం చాలా ఎక్కువ. అదులోను ఇన్నాళ్లు వాళ్లు సిట్టింగులుగానే ఉన్న నియోజక వర్గాలలోనే. వీటన్నింటితో పాటు మరో వ్యూహం కూడా లేకపోలేదు. టికెట్ టికెట్ కోసం తీవ్రంగా ఆశించి భంగపడ వారికి ఆయా నియోజకవర్గంలో సెటిమెంట్ రగిలే అవకాశం ఉంటుంది. అదే సింపతి ఎన్నికల దాకా కొనసాగితే ఆ నియోజక వర్గంలో అభ్యర్థి మారిపోయే అవకాశం కూడా ఉంది. ఈ సందర్భంగా అప్పట్లో కేసీఆర్ మాట్లాడిన ఓ మాట ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంది. “అన్ని పార్టీలకు ఎన్నికలంటే టెన్షన్ కానీ నేను ఎన్నికలు వస్తే చాలా రిలాక్స్ అవుతా” అని. అంటే కేసీఆర్ రాజకీయం ఎలా ఉంటుందో ఇక్కడే అర్థం చేసుకోవచ్చు.

## విజన్‌తో పని చేస్తే అద్భుత ఫలితాలు

తన ఆలోచనలను, గతంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1998లో ఐఐఐటీ ఏర్పాటుకు దారి తీసిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ ఛైర్మన్ రాజ్ రెడ్డితో చంద్రబాబు సంభాషణ జరిగింది. అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరడం తనకు అత్యంత సంతృప్తి ఇచ్చే అంశం అని అన్నారు. అభివృద్ధి చేయడం వేరు, ఎన్నికల్లో గెలవడం వేరని అభిప్రాయపడ్డారు. విజన్ తో పని చేయడం వల్ల భవిష్యత్తులో వచ్చే ఫలితాలకు నేటి హైదరాబాదే సాక్ష్యమని అన్నారు. స్మార్ట్ సిటీలతో పాటు స్మార్ట్ విలేజ్‌లు కూడా రావాలని చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి చెప్పిన విషయాలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. దేశ రాజధానికి ఢిల్లీకి దీటుగా హైదరాబాద్ చేసేలా ఉన్నావని ఆనాడు వాజ్ పేయి అన్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఐఎస్‌బీ, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్, నల్సార్ యూనివర్సిటీ లాంటివి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అని చంద్రబాబు అభివర్ణించారు. సాధారణ ఇంజినీరింగ్ కాలేజీల్లాంటివి ఇవి కావని, పాతిక సంవత్సరాల క్రితమే విజన్‌తో ఈ విద్యాసంస్థలను ఏర్పాటు చేశామని వివరించారు. ట్రిపుల్ ఐటీ ఏర్పాటైన కొత్తలో తనను ఛాన్సలర్ గా ఉండమని కోరారని, నేను వీసీగా ఉంటానన్నారని రాజ్ రెడ్డి అన్నారని చంద్రబాబు గుర్తు చేశారు. అయితే, అందుకు తాను తిరస్కరించానని చెప్పారు. ఎందుకంటే ఇలాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు రాజకీయ నాయకులు ఛాన్సలర్ గా ఉంటే, పదవి నుంచి పోయాక ఇంకో రాజకీయ నాయకుడు ఛాన్సలర్ అవుతారని అన్నారు. అలాంటి సమయంలో కొంత మంది రాజకీయ నాయకుల వల్ల విద్యాసంస్థ ప్రతిష్ఠకే భంగం కలుగుతుందని అన్నారు. 25 ఏళ్లుగా రాజ్ రెడ్డి ఛాన్సలర్ గా ఉండడం వల్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా సంస్థ ప్రతిష్ఠ మరింత పెరిగిందని అన్నారు.

## గోదావరి నీళ్లు తెస్తేనే కేసీఆర్ కామారెడ్డిలో అడుగుపెట్టాలి

సందర్భాల్లో చెప్పారు. కానీ, అనూహ్యంగా ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో వారి ఊసే ఎత్తలేదు. దీనిపై తాజాగా రేవంత్ రెడ్డి స్పందించారు. బీజేపీతో ఉన్న అనుబంధంతోనే కమ్యూనిస్టులను కేసీఆర్ వదిలేశారని రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం (ఆగస్టు 23) ఆయన గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీమంత్రి ఎ.చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ నుంచి జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన హుగ్గెల్లి రాములు, పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ బొందలగడ్డలా మారిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో 60 వేల బెల్టు షాపులు ఉన్నాయని, దేశంలో ఇతర ఏ రాష్ట్రంలో ఇన్ని బెల్ట్ షాపులు లేవని, అందులో తెలంగాణ నెంబర్ వన్ అన్నారు. వైన్ షాపుల టెండర్ల పేరుతో రూ.2,600 కోట్లు కేసీఆర్ కొల్లగొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే, కేసీఆర్ రూ.7,500 కోట్లకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నానని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోట బీఆర్ఎస్ ఓట్లు అడగొద్దని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చిన చోట కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదాన్ని కేసీఆర్ తుంగలో తొక్కారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కమ్యూనిస్టులను కరివేపాకులా వాడుకుని వదిలేశారని. అందుకే ఏకపక్షంగా టికెట్లు కేటాయించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణకు ఏం చేసిందో నాగార్జున సాగర్ కట్టమీద చర్చిద్దామా? అంటూ రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. చరిత్ర తిరగేసి చూస్తే కాంగ్రెస్ ఏం చేసిందో తెలుస్తుందన్నారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కామారెడ్డిలో 22వ ప్యాకేజీ పనులు పూర్తి కాలేదని, కామారెడ్డికి గోదావరి నీళ్లు తెస్తేనే కేసీఆర్ కామారెడ్డిలో అడుగుపెట్టాలన్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. విభనజ నాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే అన్నారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ మాత్రమే అన్నారు. 26న చేవెళ్లలో జరిగే సభను విజయవంతం చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు.

### దళితుడిని అయినందునే నన్ను అవమానించారు - చంద్రశేఖర్

అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను ఓడించడం తెలంగాణలో ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. దళితుడిననే కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనను అవమానించాడని అన్నారు. తాను దళితుడినని, అందుకే తాను తెచ్చిన శాలువాని అమిత్ షా తీసుకోలేదన్నారు. 70 ఏళ్ల తరువాత కూడా ఇంకా అస్పృశ్యత, అసమానత్వం కొనసాగుతోందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వస్తే 4 శాతం రిజర్వేషన్స్ తీసేస్తామని చెప్పడం నాకు బాధ కలిగించింది. అన్ని వర్గాలను ఆరాధించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. అందుకే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. 14 ఏళ్ల ఉద్యమం తరువాత తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవికి మంత్రి పదవికి రాజీనామా చేశానని, రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి పాద నమస్కారం చేద్దామని కేసీఆర్‌కి చెప్పానని, ఆయన నిరాకరించడంతో తాను వెళ్లానన్నారు. వికారాబాద్ ప్రజలు నన్ను 5సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేశారని అన్నారు. ఇప్పుడు వికారాబాద్ వదిలి జహీరాబాద్ వెళ్తున్నానని చెప్పారు.

# గ్రీన్ ఎనర్జీలో దేశానికే ఆదర్శం

ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేసే విషయంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తామని చెప్పారు. పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ అందుతుందని సీఎం జగన్ చెప్పారు. కాలుష్య కారక విద్యుత్‌పై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుంది. భవిష్యత్తులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి దారితీస్తాయని చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకూ సోలార్ వస్తుంది. సాయంత్రం నుంచి తెల్లవారుజామువరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చన్నారు. పీక్ అవర్స్‌లో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను వినియోగించుకుంటామని సీఎంతెలిపారు. ఒక కృత్రిమ బ్యాటరీగా పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు పనిచేస్తాయని.. కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదనలో ఏపీ మొదటి స్థానంలో నిలిచేలా ఈ అడుగులు వేస్తున్నామన్నారు. ఏపీలో 8999 మెగావాట్లకు సంబంధించి సోలార్, విండ్ పవర్ ఉందన్నారు. రైతులకు ఉచితంగా పగటిపూటే విద్యుత్తు అందుబాటులోకి రావాలని, 7200 మెగావాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రూ.2.49లకే ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. రైతులకు ఉచితంగా కరెంటును సమర్థవంతంగా కొనసాగించేందుకు, ఎలా ఢోకా లేకుండా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసిందని తెలిపారు. తక్కువ ధరకే కరెంటు వస్తున్నందువల్ల ప్రభుత్వానికి, జెన్‌కోకు వెసులుబాటు కలుగుతుందన్నారు. వేల మెగావాట్ల ప్రాజెక్టులకు సంబంధించి లొకేషన్లను గుర్తించామని.. 29 ప్రాజెక్టులకు సంబంధించి 33వేల మెగావాట్లకు పైగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం అయ్యాయని తెలిపారు. కొన్ని డీపీఆర్‌లు కూడా సిద్ధం అయ్యాయి వివిధ కంపెనీలకు అలాట్‌మెంట్‌కూడా చేశామని ఇందులో భాగంగానే ఎన్‌హెచ్‌పీసీతో ఒప్పందం చేసుకుంటున్నామని తెలిపారు. యాగంటిలో, కమలపాడులో దాదాపుగా 2వేల మెగావాట్లకు సంబంధించి రూ.10వేల కోట్లతో చెరిసగం వాటాతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంఓయూ కుదుర్చుకుంటున్నామని తెలిపారు. ఈ రెండు సంస్థలూ మరింతగా అడుగులు ముందుకేసేందుకు మరో 3700 మెగావాట్లకు సంబంధించిన ఫీజబిలిటీ స్టడీలు జరగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ప్రయివేటు కంపెనీలను కూడా ప్రోత్సహిస్తున్నామని గ్రీన్ ఎనర్జీ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని జనగ్ తెలిపారు. 2300 మెగావాట్ల సౌరవిద్యుత్ గ్రీన్ కో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నామని 2300 మందికి ఉద్యోగావకాశాలు వస్తాన్నారు. ఆర్సెలర్ మిట్టల్ కూడా 1014 మెగావాట్ల సోలార్, విండ్ పవర్ పనులకు శంకుస్థాన చేస్తున్నాం. దాదాపు వేయి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఎకోరన్ సంస్థ 2వేల మెగావాట్ల పునర్ ఉత్పాదక ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేస్తున్నాం. మరో 2 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానికంగా మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రతి మెగావాట్ ఉత్పత్తికి ఆ ప్రాజెక్టుల లైఫ్ ఉన్నంతకాలం రాయల్టీ కింద రూ.1లక్ష చొప్పున వస్తుందని తెలిపారు. జీఎస్టీ ఆదాయం కూడా ప్రభుత్వానికి వస్తుందన్నారు సహకారం అందిస్తున్న రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా ఉంటూ ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.30వేలు లీజు చొప్పున వస్తుందని జగన్ తెలిపారు. ప్రతి రెండేళ్లకు 5శాతం లీజు రుసుము పెరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల రైతులకూ మంచి జరుగుతుందని దశాబ్దాలుగా నీళ్లకు కటకటలాడే ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుల కారణంగా రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు. %ఉష్ణుఅనిం ఉ =వష్ణుతీఎంజగన్ చెప్పారు. కాలుష్య కారక విద్యుత్‌పై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుంది. భవిష్యత్తులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి దారితీస్తాయని చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకూ సోలార్ వస్తుంది. సాయంత్రం నుంచి తెల్లవారుజామువరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చన్నారు. పీక్ అవర్స్‌లో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను వినియోగించుకుంటామని సీఎంతెలిపారు. ఒక కృత్రిమ బ్యాటరీగా పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు పనిచేస్తాయని.. కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదనలో ఏపీ మొదటి స్థానంలో నిలిచేలా ఈ అడుగులు వేస్తున్నామన్నారు. ఏపీలో 8999 మెగావాట్లకు సంబంధించి సోలార్, విండ్ పవర్ ఉందన్నారు. రైతులకు ఉచితంగా పగటిపూటే విద్యుత్తు అందుబాటులోకి రావాలని, 7200 మెగావాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రూ.2.49లకే ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. రైతులకు ఉచితంగా కరెంటును సమర్థవంతంగా కొనసాగించేందుకు, ఎలా ఢోకా లేకుండా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసిందని తెలిపారు. తక్కువ ధరకే కరెంటు వస్తున్నందువల్ల ప్రభుత్వానికి, జెన్‌కోకు వెసులుబాటు కలుగుతుందన్నారు. వేల మెగావాట్ల ప్రాజెక్టులకు సంబంధించి లొకేషన్లను గుర్తించామని.. 29 ప్రాజెక్టులకు సంబంధించి 33వేల మెగావాట్లకు పైగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం అయ్యాయని తెలిపారు. కొన్ని డీపీఆర్‌లు కూడా సిద్ధం అయ్యాయి వివిధ కంపెనీలకు అలాట్‌మెంట్‌కూడా చేశామని ఇందులో భాగంగానే ఎన్‌హెచ్‌పీసీతో ఒప్పందం చేసుకుంటున్నామని తెలిపారు. యాగంటిలో, కమలపాడులో దాదాపుగా 2వేల మెగావాట్లకు సంబంధించి రూ.10వేల కోట్లతో చెరిసగం వాటాతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంఓయూ కుదుర్చుకుంటున్నామని తెలిపారు. ఈ రెండు సంస్థలూ మరింతగా అడుగులు ముందుకేసేందుకు మరో 3700 మెగావాట్లకు సంబంధించిన ఫీజబిలిటీ స్టడీలు జరగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ప్రయివేటు కంపెనీలను కూడా ప్రోత్సహిస్తున్నామని గ్రీన్ ఎనర్జీ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని జనగ్ తెలిపారు. 2300 మెగావాట్ల సౌరవిద్యుత్ గ్రీన్ కో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నామని 2300 మందికి ఉద్యోగావకాశాలు వస్తాన్నారు. ఆర్సెలర్ మిట్టల్ కూడా 1014 మెగావాట్ల సోలార్, విండ్ పవర్ పనులకు శంకుస్థాన చేస్తున్నాం. దాదాపు వేయి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఎకోరన్ సంస్థ 2వేల మెగావాట్ల పునర్ ఉత్పాదక ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేస్తున్నాం. మరో 2 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానికంగా మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రతి మెగావాట్ ఉత్పత్తికి ఆ ప్రాజెక్టుల లైఫ్ ఉన్నంతకాలం రాయల్టీ కింద రూ.1లక్ష చొప్పున వస్తుందని తెలిపారు. జీఎస్టీ ఆదాయం కూడా ప్రభుత్వానికి వస్తుందన్నారు సహకారం అందిస్తున్న రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా ఉంటూ ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.30వేలు లీజు చొప్పున వస్తుందని జగన్ తెలిపారు. ప్రతి రెండేళ్లకు 5శాతం లీజు రుసుము పెరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల రైతులకూ మంచి జరుగుతుందని దశాబ్దాలుగా నీళ్లకు కటకటలాడే ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుల కారణంగా రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు.

# గన్నవరం టీడీపీ ఇన్ ఛార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ యార్లగడ్డను ఇన్ ఛార్గ్ గా ప్రకటించారు. గన్నవరం ఇంఛార్జ్ గా యార్లగడ్డ వెంకట్రావును ప్రకటిస్తున్నట్లు నారా లోకేష్ వెల్లడించారు. పిల్లసైకో వంశీని, సన్నబియ్యం సన్నాసి వంశీని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. గన్నవరం సమీపంలోని చినఅవుటపల్లి ఎస్.ఎమ్.కన్వెన్షన్ హాలులో పలువురు వైసిపినేతలు, వారి అనుచరులతో యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ కంచుకోట గన్నవరం అని, ఎందరో గొప్పవ్యక్తులు ఎమ్మెల్యేలుగా గన్నవరం నుండి ఎన్నికయ్యారని లోకేష్ తెలిపారు. గతంలో తాము చేసిన తప్పువల్లే గన్నవరం ప్రజలు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారన్నారు. హేమాహేమీలను కాదని పేరు కూడా తెలియని వంశీని ఎమ్మెల్యేను చేశామన్నారు. 2019లోనూ భిన్నాభిప్రాయాలున్నా రెండోసారి వంశీని ఎమ్మెల్యేను చేశామన్నారు. ఇప్పుడు తమపై తప్పుడు ఆరోపణలు చేసే వంశీ ఆనాడు ఎందుకు బి.ఫామ్ తీసుకున్నాడని ప్రశ్నించారు. రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని, దేవుడు అన్నిరకాల పరీక్షలు పెడతారని, వాటిని తట్టుకున్నవారే నిలబడతారని లోకేష్ తెలిపారు.

తనపై, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా ఈ ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు పెట్టిందని, గన్నవరం టీడీపీ కార్యకర్తలపై దొంగ కేసులు పెట్టి, పార్టీ కార్యాలయంపైనా ఈ పిల్లసైకో దాడులు చేయించాడని వంశీని ఉద్దేశించి లోకేష్ విమర్శించారు. అతనికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తానన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిన తర్వాత తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వంశీని రాజకీయంగా శాశ్వతంగా సమాధి చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. గన్నవరం గడ్డపై టిడిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. దివంగత నేత బచ్చుల అర్జునుడు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పిల్లసైకో వైసీపీలోకి వెళ్లిన తర్వాత ధైర్యంగా బచ్చుల అర్జునుడు ముందుకు వచ్చారని, అంచలంచెలుగా అర్జునుడు పార్టీలో ఎదిగారని లోకేష్ తెలిపారు.

## ఈ నెల 23 న జెఎన్టీయూ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాకినాడ** కాకినాడ జె.ఎన్.టి.యు.–కె 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 23వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు జెఎన్ టియు–కె వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.ప్రసాద రాజు తెలిపారు. జె.ఎన్.టి.యు.–కె ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్ .ప్రసాదరాజు వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా వి.సి. ప్రసాదరాజు మాట్లాడుతూ జెఎన్ టియు–కె ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనున్నట్లు చెప్పారు.

## డిఫరెంట్ రివెంజ్ స్టోరీ..

# టిల్లూ స్క్వేర్



టాలీవుడ్ యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లు తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు, చిత్రానికి ముందు కొన్ని సినిమాలు చేసినా పెద్దగా క్లిక్ అవ్వలేదు. దీంతో రూట్ మార్చిన సిద్ధుకు.. డీజే టిల్లు మూవీతో బ్రేక్ లభించింది. దీంతో యూత్‌లో ఊహించని క్రేజ్ సంపాదించాడు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే ఇప్పుడు 'టిల్లు స్క్వేర్'పేరుతో సీక్వెల్ చేస్తూ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ కూడా పక్కా హిట్ అవుతుందన్న నమ్మకంతో ఉన్నాడు. ఈ మూవీ సెప్టెంబర్ 15వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే, మొదటి పార్ట్ లో హీరోయిన్ ని చివరిలో హీరో ట్విస్ట్ ఇస్తాడు. మొదట హీరోయిన్ చేసిన నేరం, హీరో మీద పడేలా చేస్తుంది. కానీ, హీరో చాలా తెలివిగా దాని నుంచి తప్పించుకొని, చివర్లో ఆమె నేరం చేసినట్లు నిరూపిస్తాడు. ఇప్పుడు ఈ రెండో పార్ట్ లో దానికి హీరోయిన్ రివేంజ్ తీర్చుకుంటుందట. అదేంటి? రెండో భాగంలో నేహా శెట్టి లేదు కదా? అనుపమను హీరోయిన్ గా తీసుకున్నారు కదా అనే సందేహం మీకు కలగొచ్చు. అనుపమనే హీరోయిన్ కానీ, మూవీ చివరలో నేహా పాత్ర ఉంటుందట. ఆ సమయలో ఆమె టిల్లూకి ఇచ్చే ట్విస్ట్ మూవీకే హైలెట్ అవుతుందనే ప్రచారం జరుగుతోంది. ఇదే నిజం అయితే, ఈ విషయం ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇచ్చే అవకాశం ఉంది. ఇక, మొదటి భాగం లో సిద్ధు జొన్నల గడ్డ చెప్పిన డైలాగుల తో పాటు, నేహా శెట్టి అందాలు సినిమాకి హైలెట్ గా నిలిచాయి. మూవీ విజయం సాధించడానికే ఇవే కారణం. మరి రెండో భాగంలో ఆ మ్యాజిక్ వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి. ఇక, ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. నిజానికి ఈ మూవీ ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది.

## నటిగా నిరూపించుకునే

# ప్రయత్నం

### - శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ వెల్లడి



శ్రీదేవి తనయ జాన్వి కపూర్ బాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ గా కెరీర్ కొనసాగిస్తుంది. ధడక్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన జాన్వి కపూర్ తనకు వచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ సత్తా చాటుతుంది. ఇక సౌత్ సినిమాల మీద తన ఆసక్తిని చూపించిన జాన్వి యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ దేవరతో తెలుగు పరిశ్రమలోకి ఎంట్రీ ఇస్తుంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ దేవర సినిమా పాన్ ఇండియా రిలీజ్ ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో తారక్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటుంది జాన్వి కపూర్. సీనియర్ ఎన్.టి.ఆర్, శ్రీదేవి తరహాలో తారక్, జాన్వి ల కాంబో పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఇక కెరీర్ పై ఎంతో సంతృప్తిగా ఉన్న జాన్వి రీసెంట్ ఇంటర్వ్యూలో సినిమాల్లో నటించడం వల్ల చాలా సంతోషంగా ఉన్నానని అన్నారు. అంతేకాదు సినిమా అంటే అందరిదీ అని ఇది భాషా, జాతితో విడదీయలేమని ఆమె చెప్పారు. ఈమధ్య డబ్బింగ్ సినిమాలు చాలా వస్తున్నాయి. కంటెంట్ బాగుండటం వల్ల వాటితో ఆడియన్స్ ఎంట్టంల్గ÷న్ అవుతున్నారని జాన్వి అన్నారు. అంతేకాదు ఓటీటీల వల్ల కొన్ని మంచి కథలు చిత్రాలుగా చేస్తున్నారని అన్నారు. ఇక తన కెరీర్ లో ఛాలెంజింగ్ తో కూడా కథలు ఎంపిక చేసుకుంటు న్నానని.. పాత్రకు ఎంతవరకు కావాలో ఎంత న్యాయం చేయగలనో అంత ఇస్తున్నానని అన్నారు. మంచి డాన్స్, వినోదం కూడా పండించే పాత్రలు చేయాలని జాన్వి చెప్పారు. తన తల్లి దక్షిణాది సినిమాలతోనే పరిచయం అయ్యారు. అందుకే అక్కడ తనకు ప్రేమాభిమానాలు దక్కాయని అన్నారు.నటిగా తనని తాను నిరూపించుకునే టైం ఇదే అని జాన్వి కపూర్ అంటున్నారు. దేవర తో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న జాన్వి కపూర్ ఆ సినిమా తర్వాత వరుస స్టార్ సినిమాల్లో ఛాన్స్ లు దక్కించుకుంటుందని చెప్పొచ్చు. సినిమాలతో పాటుగా తన ఫోటో షూట్స్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వస్తున్న జాన్వి సౌత్ ఆడియన్స్ ప్రేమను కూడా పొందాలని అనుకుంటుంది.

## దూసుకెళుతున్న

# జైలర్ వసూళ్లు




జైలర్ వీర విహారం ఇంకా కొనసాగుతూనే ఉంది. పాత రికార్డులను వెతికి మరీ వాటిని బ్రేక్ చేసుకుంటూ వెళ్తుంది. ప్రతీ ఏరియాలో జైలర్ విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఇక తలైవా దాదాపు పుష్కర కాలం తర్వాత హిట్టు కొట్టాడు. హిట్టంటే మళ్లీ ఆశా మాశీ హిట్టు కాదు. విక్రమ్, పొన్నియన్ సెల్వన్ వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాలను పదిరోజుల్లోనే దాటేశాడు. ఒక్క తమిళంలోనే కాదు తనకు సాలిడ్ మార్కెట్ ఉన్న తెలుగులోనూ మాస్ కంబ్యాక్ ఇచ్చాడు. నిజానికి రజనీ సినిమాలు గతకొంత కాలంగా తెలుగులో కనీసం పబ్లిసిటీ ఖర్చులు ఖర్చులను కూడా వెనక్కి తీసుకురాలేకపోతున్నాయి. కానీ జైలర్ మాత్రం ఊహించని రేంజ్‌లో దూసుకుపోతుంది. తాజాగా తెలుగులో రజనీ సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక ప్రాఫిట్స్ తెచ్చిపెట్టిన తొలి డబ్బింగ్ సినిమాగా జైలర్ రికార్డులకెక్కింది. మాములుగా ఒక సినిమా బిజినెస్ ఆ ఫలానా హీరో గత సినిమా కలెక్షన్‌లను బట్టి జరుగుతుంది. అదే విధంగా జైలర్ సినిమా తెలుగు బిజినెస్ కూడా గత సినిమా వసూళ్లను బట్టి బిజినెస్ జరుపుకుంది. రజనీ చివరి సినిమా పెద్దన్న తెలుగులో అట్టా డిజాస్టర్. కనీసం పబ్లిసిటీ ఖర్చులు కూడా వెనక్కి తీసుకురాలేకపోయింది.

దాంతో జైలర్ సినిమాకు అంత క్రేజ్ ఉన్నా.. తెలుగులో మాత్రం రూ.12 కోట్లకు బిజినెస్ లెక్కలను క్లోజ్ చేసుకుంది.ఏషియన్ సునీల్ నారంగ్‌తో కలిసి దిల్‌రాజు ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేశాడు. కేవలం రెండు రోజుల్లోనే ఈ సినిమా తెలుగులో బ్రేక్ ఈవెన్ మార్క్‌ను దాటేసింది. ఇక మూడో రోజు నుంచి లాభాల బాట పట్టింది. ఎన్ని లెక్కలు వేసుకున్న మహా అయితే ఈ సినిమా పది కొట్ల లాభాలు తెస్తుందని అనుకున్నారు. కానీ ఊహించని రేంజ్‌లో ఈ సినిమాకు రెస్పాన్స్ రావడం.. పోటీగా వచ్చిన భోళా దిబేల్‌మని పడిపోవడంతో ఈ సినిమా కలెక్షన్‌లకు రెక్కలొచ్చాయి. రోజు రోజుకు కలెక్షన్‌ల సంఖ్యతో పాటు టిక్కెట్‌లు కూడా భారీ రేంజ్‌లో తెగుతూ వచ్చాయి. ఇప్పటి వరకు తెలుగులో ఈ సినిమా రూ.42 కోట్లకు పైగా షేర్‌ను రూ.80 కోట్ల రేంజ్‌లో గ్రాస్‌ను కలెక్ట్ చేసింది. అంటే బయ్యర్లు ఈ సినిమా రూ.30 కోట్ల ప్రాఫిట్స్‌ను అందించింది. ఇప్పటివరకు ఏ డబ్బింగ్ సినిమా కూడా ఈ రేంజ్‌లో ప్రాఫిట్స్ తీసుకురాలేదని డిస్ట్రిబ్యూటర్లే తీర్మానించేశారు. పన్నెండు రోజుల పాటు వరుసగా కోటికి పైగా షేర్ సాధించి తెలుగు బాక్సాఫీస్‌పై అద్భుతాలు సృష్టించింది.

# హిరాణీ దర్శకత్వంలో షారూఖ్ డంకీ



జవాన్ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ నటించనున్న సినిమా డంకీ. రాజ్ కుమార్ హిరాణీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో షారుఖ్ ఖాన్ సరసన తాప్సీ పన్ను నటిస్తుంది. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఒకటి అయిన ఈ సినిమా ఇప్పటికే సగనికి పైగా షూటింగ్ కప్లీంట్ చేసుకుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. దీపావళి కానుకగా షారుఖ్ డంకీ సినిమా టీజర్ ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారని టాక్. దీపావళికి విడుదల కానున్న సల్మాన్ ఖాన్ టైగర్ జిందా హై 3 (టైగర్ త్రీ)తో పాటు డంకీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ అదే నిజమైతే అటు షారుఖ్ ఫ్యాన్స్‌తో పాటు ఇటు సల్మాన్ ఫ్యాన్స్‌కు పండగ అనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక సమాచారం కొరకు మరింత సమయం వేచి చూడాల్సి ఉంది. డ్రామా, రొమాన్స్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను జియో స్టూడియోస్ , రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, రాజ్‌కుమార్ హిరానీ ఫిల్మ్స్ బ్యానర్‌లో హిరానీ, గౌరీ ఖాన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బోమన్ ఇరానీ , విక్కీ కౌశల్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# బెదురులంకల మూవీలో చిరంజీవి

### - ఆసక్తికరంగా మారిన కామెంట్స్




మెగాస్టార్ చిరంజీవికి––యంగ్ హీరో కార్తికేయ డైహార్డ్ అభిమాని అన్నది చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చి ఎదుగుతున్నాడు. నటుడిగా ఇప్పుడిప్పుడే నిలదొక్కు కుంటున్నాడు. కార్తికేయ పట్ల చిరంజీవి అంతే అభిమానంతో ఉంటారు. ఇలా తన స్ఫూర్తితో ఎదిగిన వారికి చిరు ఎప్పుడూ తన వంతు సహకారం అందిస్తుంటారు. తమ సినిమా ప్రచారాల్లో పాల్గొనడం వంటివి చేస్తుంటారు. తాజా గా కార్తికేయ నటించిన 'బెందురులంక 2012 రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇందులో హీరో పాత్ర పేరు చిరంజీవి వాస్తవ పేరుని పెట్టారు. దీంతో ఈ సినిమాలో చిరంజీవి బ్రాండ్ ని వాడుతున్నారా? అన్న ప్రశ్నకు కార్తికేయ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఇందులో నా పాత్ర పేరు శివ. ఓ సన్నివేశంలో శివ బిగిన్స్..ఆట మొదలు అన్నట్లు చెప్పాలి. కానీ శివ పేరు చిన్నగా ఉండటంతో దాని ప్రభావం అంతగా కనిపించడం లేదనిపించింది. అదే సమయంలో సెట్లో ఎవరో శివ శంకర్ అనే పేరు ఉంటే బాగుంటుం దన్నారు. అప్పుడే శివశంకర వర ప్రసాద్ పేరు మదిలోకి వచ్చింది. అలా అప్పటికప్పుడు అనుకుని ఆ షాట్ లో చెప్పాం తప్ప సినిమాలో చిరంజీవి పేరు వాడుకోవాలని అన్న ఉద్దేశం లేదన్నారు. సిటీలో జాబ్ మానేసి బెదురులంక వచ్చిన తర్వాత ఆ గ్రామంలో చోటుచేసుకున్న సంఘటనలే ఈ సినిమా. అన్ని రకాల అంశాలు కథలో ఉన్నాయి. మంచి విజయం సాధిస్తామన్న నమ్మకం ఉంది. ప్రతీ సినిమా హిట్ అవ్వాలనే చేస్తాం. కానీ అలా జరగదు. కొన్ని ఆడతాయి. కొన్ని పోతాయి. పోయిన సినిమాలో ఎక్కడ తప్పు జరిగిందో విశ్లేషించుకుంటా. యూవీ క్రియేషన్స్ లో ప్రశాంత్ అనే కొత్త కుర్రాడితో ఓ సినిమా చేస్తున్నా. యాక్షన్ తో కూడిన క్రైమ్ కామెడీ చిత్రమిది. మరో రెండు..మూడు సినిమాలు చర్చల్లో దశలో ఉన్నాయి. అవి ఒకే అయితే అధికారికంగా నేనే చెబుతా' అని అన్నారు.




# బీదర్‌లో సైంధవ్

# పోరాట సన్నివేశాలు

వెంకటేష్ నటిస్తున్న 'సైంధవ్' సినిమా పూర్తి కావొస్తోంది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో హిందీ నటుడు నవాజుద్దీన్ సిద్ధికితో పాటు, శ్రద్ధ శ్రీనాథ్, రుహాణి శర్మ, ఆండ్రియా జెర్మియా సారా, జయప్రకాశ్ ఇలా చాలామంది వున్నారు. ఈ సినిమా కథ తండ్రి, కూతుర మధ్య వుండే అనుబంధం మీద ఉంటుందని తెలిసింది. ఇది ఒక యాక్షన్, సైన్స్, సెంటిమెంట్ అన్నీ ఇందులో వుంటాయని అంటున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ఎక్కడ జరుగుతోందో తెలుసా? బీదర్ లో 'సైంధవ్' టీము పని చేస్తోందని, అక్కడ ఒక పెద్ద పోరాట సన్నివేశం చిత్రీకరణ చేస్తున్నారని తెలిసింది. వెంకటేష్, విలన్స్ తో పోరాటం చేసే సన్నివేశాలను దర్శకుడు శైలేష్ కొలను చిత్రీకరిస్తున్నట్టుగా తెలిసింది. ఈ పోరాట సన్నివేశం, సినిమాలో చాలా కీలకం అని, అందుకనే అది బీదరు వెళ్లి అక్కడ తీస్తున్నట్టుగా తెలిసింది. ఇంతవరకు విడుదలైన ఈ సినిమా పోస్టర్స్, టీజర్ చూస్తే కనక ఇది ఒక యాక్షన్ చిత్రం అని అర్థం అవుతుంది. అలాగే ఇందులో తండ్రి, కూతురు సెంటిమెంట్ కూడా బాగా వర్క్ అవుట్ అవుతుందని కూడా తెలిసింది. కూతురి కోసం, వెంకటేష్ ఏమి చేశారు, ఎటువంటి ఇబ్బందులని ఎదుర్కొన్నారు, చివరికి ఏమి అయింది, అన్న నేపథ్యంలో ఆసక్తికరంగా వుండే సినిమా అని తెలుస్తోంది.

# అక్రమ షెడ్డు నిర్మాణాలపై చర్యలేవి.?

- అవినీతి అక్రమాలకు నిలయంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్
- ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో అక్రమ షెడ్లు
- జనావాసాల మధ్య భారీ షెడ్డు నిర్మాణం
- మామూళ్లతో పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు





**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** అక్రమ షెడ్డు నిర్మాణాలకు బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ అడ్డాగా మారింది.అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బోడుప్పల్ మునిసిపాలిటీ పరిధి 1 వ డివిజన్ చెంగిచర్ల నుండి బొల్లిగూడ వెళ్లే ప్రధాన రహదారిలో గ్రౌండ్ ఫ్లోర్ లో కమర్షియల్ షెటర్ నిర్మాణాలతో పాటు 2 వ 3 వ అంతస్థులో భారీ అక్రమ షెడ్డు నిర్మిస్తున్నప్పటికి మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహారించాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలున్నప్పటికి బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో అవేంపట్టనట్టుగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కమర్శియల్ షెటర్, షెడ్డు నిర్మిస్తున్నారని అధికారులకి పిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోకుండా భారీగా లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు అధికారులకు సైతం ఆసరా పథకముల ఉపయోగపడుతుందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.దీనితో మున్సిపాలిటీకి రావలసిన ఆదాయమునకు గండి పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కట్టడాలపై ద్రుష్టి పెట్టాలని పదే పదే ఆదేశాలు జారీ చేస్తున్న వాటిని ఆచరించడంలో మాత్రం బోడుప్పల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమవుతున్నారు. సాధారణంగా భవన నిర్మాణానికి రెండు లేదా ఐదు అంతస్థులకు అనుమతులిస్తారు కానీ జనావాసాల మధ్య భారీ గోదాం లేదా షెడ్డు నిర్మాణం చేసేందుకు ఎలాంటి అనుమతులు జారీ చేయరు. అక్రమ షెడ్ నిర్మాణదారుడు ప్రజా ప్రతినిధుల అండదండలతో అధికారుల ప్రోత్సాహంతో తన పని తాను చక చక కానిస్తున్నాడు అధికారులు మాత్రం లంచాలు తీసుకొని ఏసీ గదిలో మౌనంగా కూర్చుంటున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మానాల విషయంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఒక్క నోటీసు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారే తప్ప అక్రమ నిర్మానాలను పూర్తిగా కూల్చివేసే దిశగా అడుగులు వేయడం లేదు.అక్రమ నిర్మాణాలను అధికారుల ద్రుష్టికి తీసుకువస్తే చూస్తాములే, పరిశీలిస్థాములే అని చివరికి నోటీసులు ఇచ్చి మరింతగా లంచాలు తీసుకొని చేతులు దులిపేసుకుంటున్నార ని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాలు అధికారులు తెలిసి జరుగుతున్నాయా లేక నాయకుల అండదండలతో జరుగుతున్నాయా.? పేదలు బలహీనులు చిన్న రూములు వేసుకుంటే ఆగమేఘాల మీద వచ్చి కూల్చివేసే కొత్త కొత్త రూల్స్ చెప్పి కూల్చే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంత జరుగుతున్న ఎందుకు అడ్డుకోవడం లేదని ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి వేరొక న్యాయమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ షెడ్ నిర్మాణం



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్లో గల నల్లగండ్ల హుడా కాలనీ లో గల ప్లాట్ నెంబర్ 430,431 లలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ గా భారీ అక్రమ షెడ్డు వేసి ప్రభుత్వాన్ని మోసం చేసి జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న నిర్మాణదారుని పైన చర్యలు తీసుకోవాలని మిద్దెల మల్లారెడ్డి కోరారు. జిహెచ్ఎంసి ఖజానా ఇప్పటికే ఖాళీగా ఉంది కాంట్రాక్టర్లకు సరైన సమయానికి బిల్లులు కూడా ఇవ్వడం లేదు ఇలా ఎవరికి వారే ప్రభుత్వాన్ని మోసం చేస్తూ కమర్షియల్ గా నిర్మాణానికి అనుమతులు తీసుకుంటే ఎక్కువ డబ్బులు కట్టాల్సి వస్తుందని రెసిడెన్షియల్ గా అనుమతులు తీసుకొని అధికారులను మోసం చేసి నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారుల పైన తక్షణమే చర్య తీసుకొని కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

## పార్టీ నిర్ణయమే ఫైనల్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఎంతటి వారైనా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందేనని, అందుకు తానుకూడా అతీతం కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మైనంపల్లి హన్మంతరావు వ్యవహారంపై ఆమె తీవ్రంగా స్పందించారు. పార్టీలో తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. ఎవిరికి వారు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. గతంలో స్టేషన్ ఘనాపూర్‌లో రాజయ్యకు టిక్కెట్ ఇచ్చినప్పుడు కడియం శ్రీహరిగారు నిలబడి గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు కడియంకు సీటు ఇవ్వడం జరగిందన్నారు. గెలుపు అంశాలను దృష్టిలో పెట్టుకుని అధినేత కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని మీడియా సమావేశంలో అన్నారు. ఇక కెసిఆర్ రెండుచోట్ల పోటీ చేయడంపై కొందరు వక్రభాష్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ భయపడి పోయారని చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. భయమంటే ఏమిటో కెసిఆర్‌కు తెలియదన్నారు. ఆయనచరిత్రలో భయం అన్న పదం లేదన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా చర్యలు తప్పవని బీఆర్ఎస్ నాయకులను ఆమె హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్న ఎవరైనా సరే మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఎమ్మెల్యే టికెట్ రాని అందరికీ తగిన ప్రాధాన్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్‌కు భయమన్నది లేదని తెలిపారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తుందని ఆమె ఆరోపించారు. గత ఎన్నికల్లో హామీలను ప్రజలు నమ్మలేదని అన్నారు. ఇకపోతే మహిళా రిజర్వేషన్లు తన వ్యక్తిగత ఎజెండా కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దేశంలోని మహిళలందరూ చట్టసభల్లో రిజర్వేషన్లు కోరుకుంటు న్నారని తెలిపారు. మహిళల రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ కూడా కొట్లాడారని ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం పార్లమెంటులో మహిళలు కేవలం 12 శాతం మాత్రమే ఉన్నారని అన్నారు. తొలి లోక్‌సభలో 8 శాతం మహిళా ఎంపీలే ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 12 శాతానికి మాత్రమే చేరిందని అన్నారు. మణిపూర్‌లో ఇప్పుడు ఇద్దరు మహిళలు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగానే మహిళలు మిగిలిపోవాలా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకులు అనవసరంగా తనపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2010 రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లు.. 2023 వచ్చినా ఎందుకు ఆమోదం పొందడం లేదని ప్రశ్నించారు. 14 ఏండ్లుగా సర్కార్ మహిళా బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని నిలదీశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం వచ్చే డిసెంబర్‌లో మరోసారి దీక్ష చేస్తామని ఆమె ప్రకటించారు. ఈ దీక్షకు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, స్మృతి ఇరానీ సహా మహిళా నేతలు అందర్నీ ఆహ్వానిస్తామని తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఓ ప్రొఫెసర్ ఆరోపించారని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత.. దీన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీకి ఓటు వేసినా బీజేపీకే వెళ్తుందని ఓ ఎంపీ అనడం దారుణమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పై కవిత కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో సంయమనం అవసరమని, బాధ్యతతో ఉండాలన్నారు. మైనంపల్లి కామెంట్స్‌ను ఖండిస్తున్నానన్నారు. ఆయన సీటు మార్పుపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేసిఆర్‌కు భయం అంటూ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఎక్కడైనా నామినేషన్ వేసి గెలిచిన నాయకుడు కేసీఆర్ అని, కామారెడ్డి పోటీలో వ్యూహం ఉందని.. అందుకే పోటీ చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు అంశంపై బిజెపి, కాంగ్రెస్ చిన్నచూపు చూస్తున్నాయని ఎంఎల్‌సి కవిత తెలిపారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వడంలో బిజెపి-కాంగ్రెస్ విఫలమయ్యాయని మండిపడ్డారు. ఇవిఎం ట్యాంపరింగ్ జరుగుతున్నట్టు అనుమానాలు ఉన్నాయని, ఎంపి అర్వింద్‌పై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని కవిత హెచ్చరించారు. అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని కవిత ప్రశంసించారు. హర్యానాలో పదో తరగతి చదివిన వాళ్లే ఎన్నికలలో పోటీ చేయాలని చట్టం తీసుకొచ్చారని, మహిళలు ఎక్కువ చదువుకున్నవారు ఉండరు కావునా ఈ చట్టం తీసుకొచ్చారని దుయ్యబట్టారు. 1996లో అప్పటి ప్రధాని దేవెగౌడ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టారని, 2010లో రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేశారని, 2023వరకు పార్లమెంట్ లోని లోక్ సభలో ఎందుకు బిల్లు పాస్ చేయలేదని కవిత ప్రశ్నించారు.

# ఉప్పల్ బిజెపి పార్టీలో గందరగోళం

- ఎన్ వి ఎస్ ఎస్ కు డిపాజిట్ రాలే కదా మళ్లీ టికెట్ ఎందుకు.?
- ఉప్పల్ నియోజకవర్గ బిజెపి బలమైన నాయకుడు ఎన్ వి ఎస్ ఎస్ మాత్రమే
- ఎన్ వి ఎస్ ఎస్ కు వ్యతిరేకంగా గ్రూప్ రాజకీయాలు
- బీసీలకు అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆందోళన
- అవినీతి అక్రమాలు ప్రజా సమస్యలపై పోరాడింది ఎన్ వి ఎస్ ఎస్ మాత్రమే
- అప్పుడే బీఆర్ఎస్ నాయకులతో లోపాకారి ఒప్పందం జరిగిందా.?

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ గ్రూప్ రాజకీయాలు రోజురోజుకు తారస్థాయికి చేరుతున్నాయి. ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ తరపున అవినీతి అక్రమాలపై ప్రజల సమస్యలపై ఒక్కరంటే ఒక్క నాయకుడు పోరాటం చేసింది లేదు. అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడింది లేదు. కేవలం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఒక్కడే పోరాడిన నాయకుడు. కానీ ఎమ్మెల్యే టికెట్ కోసం గల్లీ నాయకుడు కూడా నాకు కావాలి అంటూ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కి వ్యతిరేకంగా మాట్లాడడం విడ్డూరంగా మారింది. చిల్కానగర్ డివిజన్ లో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో రస భస పరిశీలకుడి ముందే జిందాబాద్ లు ముర్దాబాదులు, బిజెపి పార్టీ అధిష్టానం అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కు పార్టీ టికెట్ ఇవ్వద్దని బిజెపి సీనియర్ నాయకులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందాక నియోజకవర్గం పై పట్టు సాధించలేకపోయారని పార్టీలో ఉన్న కార్యకర్తలను నాయకులను అసలు పట్టించుకోకుండా ఏకచక్రాధిపత్యంగా తాను చేసిన తీవ్ర తప్పిదాలే తాను 2018లో ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రభాకర్ కు డిపాజిట్లు కూడా రాకుండా చేశాయన్నారు. ఎన్ వి ఎస్ ఎస్ ఎమ్మెల్యేగా ఉండి డిపాజిట్ కూడా సంపాదించుకోలేని వ్యక్తికి తిరిగి పార్టీ టికెట్ ఇస్తే ఇక్కడ పార్టీ గెలుస్తుందా అని బిజెపి సీనియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. బిజెపి అధిష్టానం బడుగు బలహీన వర్గాలకు ఉప్పల్ నియోజకవర్గ బిజెపి పార్టీ నుంచి టికెట్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నుంచి బండారు లక్ష్మారెడ్డి ని అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా బండారి లక్ష్మణ రెడ్డి ని అభ్యర్థిగా నిలబెట్టే అవకాశాలు ఉన్నాయని కాబట్టి బిజెపి పార్టీ బీసీ అభ్యర్థికి పార్టీ టికెట్ ఇస్తే ఘన విజయం సాధిస్తారని ఉప్పల్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు అధిక సంఖ్యలో ఉండడం పార్టీకి కలిసి వచ్చే విషయమని ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్యకర్తల్ని నాయకుల్ని, చివరికి జర్నలిస్టులను కూడా పట్టించుకోకుండా ఉన్నారని పార్టీ విధివిధానాల కట్టుబడి పార్టీలోనే ఉంటూ బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేశారని ఇప్పుడు అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోకపోతే ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ కి నష్టం వాటిల్లక తప్పదని ఇప్పటికే చాలామంది కార్యకర్తలు నాయకులు పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్నారని కానీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించాక పార్టీ మారాలని చాలామంది నాయకులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటికైన ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించాలంటే బడుగు బలహీన వర్గాల అభ్యర్థిని కి పార్టీ టికెట్ ఇవ్వాలని బిజెపి కి బచావో, ప్రభాకర్ కు హటావో, అనే నినాదంతో పార్టీ హై కమాండ్ కు ఫిర్యాదు చేశారని ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కావాలంటే అధిష్టానం సరైన నిర్ణయం తీసుకొని సరైన అభ్యర్థిని నిలబెట్టాలని బిజెపి పార్టీ నాయకులు కోరుతున్నారు. కానీ ఇన్ని రోజులు ప్రజా సమస్యలపై ఒక్క నాయకుడు కూడా పోరాటం చేయలేదు ధర్నా చేయలేదు. నిరసన తెలుపలేదు ఇవన్నీ చేసింది మాత్రం ఓన్లీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాత్రమే కానీ ఇప్పుడు మాత్రం ఎన్ వి ఎస్ ఎస్ కు టికెట్ ఇవ్వద్దని కొంతమంది ఆందోళనకు దిగడం విడ్డూరంగ మారింది. అప్పుడే కొంతమంది నాయకులు టిఆర్ఎస్ పార్టీతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని ఎన్ వి ఎస్ ఎస్ పై వ్యతిరేకత చూపిస్తున్నారన్న ఆరోపణలు తినిపిస్తున్నాయి. గతంలో కూడా కొంతమంది బిజెపి నాయకులు బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి బిజెపిని ఒడగోట్టారన్న విషయం అందరికీ తెలిసిందే.








Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588